ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

కంచి ధర్మవరం చీరలకు పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఉదయం
★★★ Telephones : 74212, 74343
ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు
121886
సంపుటి 16 సంచిక 75
విజయవాడ, సెప్టెంబరు 15, 1975 సోమవారం
6 పేజీలు 25 పైసలు

ampro గ్లూకోస్
వంపే వాలు శక్తిని పెంచే ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
వంపే వాలు నోరూరించే ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
విటమిన్లన్నింటికి మారుపేరే ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
AMPRO FOOD PRODUCTS, Hyderabad.

వ్యవసాయ రంగానికి సంబంధించిన శాఖల సమన్వయానికి త్వరలో బిల్లు

సహాయ అధికారుల రాష్ట్రస్థాయి సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

రాష్ట్రాలతో సంప్రతించిన తర్వాతనే, కేంద్ర ఉద్యోగుల కరవుభత్యం పెంచాలని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14— ఆయకట్టు భూముల అభివృద్ధికి ఏర్పడనున్న అథారిటీ పని చేసేందుకు, వ్యవసాయ రంగంలో సంబంధంవున్న శాఖల మధ్య సమన్వయం కుదర్చడానికి త్వరలో చట్టాన్ని చేయబోతున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు సూచించారు.

నేటి ఉదయం వ్యవసాయ సహాయ అధికారుల సంఘం రాష్ట్రస్థాయి ద్వితీయ వార్షికోత్సవాల సందర్భంగా ఆయన ఈ సూచన చేశారు

వ్యవసాయం, సహకారం, రెవిన్యూ, పబ్లిక్ వర్క్సు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖలు ఎవరి పద్ధతిలో వారే కార్యక్రమాలు చేపట్టడం వల్ల వ్యవసాయ రంగంలో జరుగవలసినంత కృషి జరగడానికి వీలుపడడంలేదన్న అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వ్యక్తంచేశారు.

మనకు గల వ్యవసాయ వనరులను సక్రమంగా, సమర్థంగా వినియోగించుకొనడానికి ఈ అథారిటీ తోడ్పడగలదని, అందుకు చట్టం చేయవలసిన అవసరం వున్నదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

వ్యవసాయం, రవాణా శాఖల మంత్రి శ్రీ చొక్కారావు సభకు అధ్యక్షత వహించారు.

ఆదనపు వ్యయం లేకుండా వున్నట్టయితే వ్యవసాయ సహాయ అధికారులకు గజెటెడ్ హోదా ఇచ్చేందుకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ప్రస్తుతం వ్యవసాయ శాఖలో ఖాళీలుగా వున్న వందలాది పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ చొక్కారావు ప్రసంగిస్తూ: సమర్థులైన సిబ్బందిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అసమర్థులను నిర్మొగమాటంగా ఇంటికి పంపిస్తుందని హెచ్చరించారు.

ముందుముందు వేతనాలను నిర్ణయించడంలో మారిన దృక్పథం వస్తుంది. కుర్చీలో కూర్చుని ఆదేశాలు జారీచేసే వారికన్నా క్షేత్రంలో పనిచేసే ఉద్యోగులకే అధిక వేతనాలు లభిస్తాయని, ఆ పరిస్థితి త్వరలో రావలసివున్నదని శ్రీ చొక్కారావు అన్నారు.

వ్యవసాయోత్పత్తులు పెంచడానికి కృషిచేస్తామని వ్యవసాయ సహాయశాఖ అధికారులు నిర్ణయం తీసుకొన్నందుకు మంత్రి అభినందించారు.

మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జగపతిరావు, శాసనసభ్యుడు శ్రీసత్యనారాయణ వ్యవసాయ సహాయ అధికారుల స్థితిగతులను మెరుగుపరచవలసిన ఆవశ్యకత వున్నదని అన్నారు.

డైరెక్టర్ శ్రీ టి. ఎన్. రాఘవేంద్రరావు, అడిషనల్ డైరెక్టర్ ప్రసంగించారు.

కరవుభత్యం సమస్య

రాష్ట్రప్రభుత్వాలతో సంప్రతింపులు జరుపకుండా కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు కరవుభత్యం పెంచడంవల్ల ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

ఈ విషయం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి దృష్టికి తీసుకురావలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

తమ వేతనాలు పెంచాలని సంఘం ప్రతినిధులు నిన్న విజ్ఞప్తిని ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ ఈ ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు కరవుభత్యం పెంచడంవల్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుకూడా తమకు ఇవ్వాలని కోరుతున్నారని దీనివల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం అవుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

అసలే పన్నుల బాధతో సతమతమౌతున్న ప్రజలు అదనపు భారం మోసే స్థితిలో లేరని ఆయన చెప్పారు.

కరవుభత్యం పెంచే ముందు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రతించాలని, లేదా రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించే విధంగా అదనపు ఆర్థిక సహాయం చేయవలసి వుంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఫారెస్టు గార్డుగా పనిచేస్తున్న సింహం

జునాఘడ్, సెప్టెంబర్ 14— గిర్ అడవిలో పశువులు ప్రవేశించకుండా ఒక ఆడసింహం అడ్డుకుంటున్నది.

గిర్ ఆడవి సరిహద్దులోని హరిపూర్ గ్రామం సమీపంలో ఒక ఆడసింహం పెక్కు పశువులను చంపుతున్న వార్తలు చేరడంతో వన్యమృగ సంరక్షణ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

అడవిలో ఒక మారు మూల ఆ సింహం ఒక పిల్లను కన్నట్టు వారు కనుగొన్నారు.

అయితే, చేరువలోనే మరొక ఆరు సింహాలు వుండడంతో ఆ సింహం తన పిల్లను వన్యమృగ సంరక్షణ కేంద్రం గోడపై వుంచి కాపాడుతున్నది.

ఈ సింహం సుమారు పది పశువులను చంపింది. ఆ సింహం ఒక ఫారెస్టు గార్డు మాదిరిగా కూర్చుండి ఆడవిదాపుకు వచ్చిన పశువులపైదూకి చంపుతున్నది. అయితే, అది మనుషుల ప్రాణాలు తీసిన వార్తలు ఏమీ అందలేదు.

దుకాణాలు, వేతనచట్టాల అమలుకు సలహా మండలి

కార్మిక మంత్రి అధ్యక్షతన యజమానులు, ఉద్యోగుల ప్రతినిధులతో నియామకం

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, సెప్టెంబరు 14— దుకాణాలు, సినిమాథియేటర్లు, హోటళ్ళలో ఉద్యోగాలకు సంబంధించిన 1966 వ సంవత్సరం దుకాణాలచట్టం, 1948 కనీస వేతనాల చట్టాలను కట్టుదిట్టంగా అమలు పర్చేందుకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో సలహా మండలిని నియమించింది.

కార్మిక మంత్రి శ్రీ అంజయ్య అధ్యక్షుడుగా, లేబరు కమిషనరు సభ్యుడుగా, జాయింట్ కమిషనరు కన్వీనరు సెక్రటరిగా ఈ సలహా మండలిలో వుంటారు.

మూడు సంవత్సరాలపాటు ఈ మండలి అమలులో వుంటుంది.

చట్టానికి అవసరమైన సవరణలు సూచించడం, మినహాయింపులను సూచించడం, చట్టాన్ని ఇతరవర్గాలకు వర్తింపజేయవలసిన అవశ్యకతవుంటే సూచించడం, కనీస వేతనాలచట్టాన్ని పటిష్టంగా అమలుపరచడంలో తోడ్పడం ఈ సలహా మండలి ప్రధాన బాధ్యతలు.

ఈ సలహామండలిలో కొందరు అనధికార సభ్యులు వుంటారు.

శ్రీయుతులు సి.హెచ్. సూర్యనారాయణరావు, ఎం. నాగిరెడ్డి, నాగం కృష్ణారావు, ఎస్. రామచంద్రారెడ్డి (శాసన సభ్యులు) సలహా మండలిలో అనధికార సభ్యులు.

వివిధ సంస్థలకు చెందిన ఈ దిగువ పేర్కొన్న వారికి కూడా ప్రాతినిధ్యం ఇచ్చారు.

దుకాణాలు : శ్రీయుతులు కె. ఎం. ఎస్. గుప్త, గోలి ఈశ్వరయ్య, పి. సుబ్బారాయుడు (యజమానులు) శ్రీయుతులు డి. వెంకటేశం, పి. భాసుదేవ్, మహ్మద్ ఇబ్రహీం, బి. జి. టిమ్ ప్రకాశ్. (ఉద్యోగులు)

థియేటర్స్ కంపెనీలు శ్రీ డి. ఆర్. వర్మ (యజమాని) శ్రీ అమరనాథ్ బద్మా (ఉద్యోగి)

వ్యాపార సంస్థలు : శ్రీ కె. ఆర్. విష్ణు. జయంత్ జె. పాంఖ్ (యజమానులు) శ్రీయుతులు కనకాల పెంటయ్య. ఎ. హనుమంతరావు (ఉద్యోగులు).

సినిమా : కె. రామారావు (యజమాని) శ్రీ సలామ్ సాహిది (ఉద్యోగి).

హోటల్స్ కె. వేణుగోపాలరావు. సుందరరావు (యజమానులు). శ్రీ కె. శ్రీనివాసరావు. శ్రీ అమర్‌నాథ్ నిగం (ఉద్యోగులు).

టీచర్లకు వేసవి సెలవుల జీతాలు

రాష్ట్ర ప్రభుత్వం వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు14— వేసవి సెలవులకు పాఠశాలను మూయడానికి ముందు స్కూలు సంవత్సరంలో చివరి రోజువరకు పని చేసే ఉపాధ్యాయులకు వేసవి సెలవుల జీతం పొందడానికి అర్హులని, అక్టోబరు ఒకటవ తేదీ తరువాత రిటైర్ అయి తిరిగి నియమించబడినవారు కూడా జీతం పొందవచ్చునని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

ఈ సందర్భంగా ఉత్పన్నమైన ఆడిట్ అభ్యంతరాలను రద్దుచేయవలసిందని. ఉపాధ్యాయులకు చెల్లించవలసిన మొత్తాలను అపినట్టయితే చెల్లించడానికి అనుమతి ఇవ్వవలసిందని అకౌంటెంట్ జనరల్ ఆఫీసును ప్రభుత్వం ఆదేశించింది.

శ్రీయుతులు డి. ఎస్. బ్రహ్మాణ్యం. పి. భుజంగరావు విజ్ఞాపనలు చేయగా ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది.

కొట్టాయంలో తెల్ల సిమెంట్ ఉత్పత్తి

కొట్టాయం, సెప్టెంబరు 14— కొట్టాయం ఉత్పత్తిఅయే తెల్లసిమెంట్‌కు అరబ్ దేశాలలో మంచి గిరాకి వుందని కేంద్ర పరిశ్రమలశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి నేడిక్కడ చెప్పారు.

ఈ సమస్యపై తాను రాష్ట్ర పరిశ్రమల మంత్రితోను, ఇతర అధికారులతోను చర్చలు జరిపినట్టు ఆయన తెలిపారు.

ఇక్కడికి సమీపంలోని తిరువాన్కూరు సిమెంట్స్‌లో ఉత్పత్తిచేసే తెల్ల సిమెంటు ఆసియా మొత్తంలోకల్లా ముఖ్యమైనదిగా పరిగణిస్తాడు.

జాతిపునర్నిర్మాణానికి ఉత్పత్తి శక్తి పూర్తిగా వినియోగం

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ పాయ్ ఉద్ఘాటన

బొంబాయి, సెప్టెంబర్ 15— జాతీయ పునర్నిర్మాణానికి యంత్రశక్తిని, అంగబలాన్ని పూర్తిగా ఉపయోగించుకొనాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ సూచించారు.

"అత్యయిక పరిస్థితి, ఉద్యోగుల బాధ్యత" అన్నఅంశంపై ఇక్కడ సభను ప్రారంభిస్తూ అలా అన్నారు.

బ్యాంకులు, జీవితబీమా సంస్థలు, వ్యాపార సంస్థల సంఘాలు ఏర్పాటుచేసిన ఈ సభలో ప్రసంగిస్తూ, ఉద్యోగులు సమాజంపట్ల నిర్వర్తించవలసిన బాధ్యతలను పూర్తిగా గుర్తెరిగి, శక్తివంచన లేకుండా పాటుపడాలన్న దృక్పథాన్ని పెంపొందించుకుంటేనే వారి పూర్తి శక్తి ఉపయోగపడగలదని కూడా శ్రీ పాయ్ అన్నారు.

అస్థిరతవల్ల వాటిల్లిన ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకే ప్రభుత్వం ఇటీవల చర్యలుగైకొన్నదని. అలాంటి అస్థిరత పరిస్థితులలో ఏ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందజాలదని. ద్రవ్యోల్బణం అవిచ్ఛిన్నంగా కొనసాగితే ఏ ప్రజాస్వామ్య దేశమైనా నిలవజాలదని కూడా కేంద్ర మంత్రి అన్నారు.

ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందితేఉద్యోగావకాశాలు పెరుగుతాయని, ఏ ప్రాంతానికి చెందితే ఆ ప్రాంతంలోనే ఉద్యోగాలు ఇవ్వాలన్న పేర్పాటు ధోరణలను తొలగించవచ్చునని, అందువల్ల "ఆర్థిక సుస్థిరతకు అత్యయిక పరిస్థితి అవసరమైందని అన్నారు.

విశాఖలో పదికిలోల నగల పట్టివేత

విశాఖపట్నం, సెప్టెంబరు 14— నగరంలోని దొండపర్తిలో నిన్నరాత్రి ఎక్సైజు అధికారులు వడ్డీ వ్యాపారం చేస్తున్న ఒక స్త్రీ ఇంటిపై దాడిచేసి నాలుగున్నర లక్షల రూపాయలు విలువ గల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ నగలు 10 కిలోలకుపైగా ఉన్నాయట.

ఈ వడ్డీ వ్యాపారి 176 వేల రూపాయల మేరకు నగల రూపంలో పట్టుబడినట్టు కన్పిస్తున్నదని. వీటికి జమాఖర్చులు లేవని సెంట్రల్ ఎక్సయిజ్ అసిస్టెంటు కలెక్టరు శ్రీ ధర్మయ్య వెల్లడించారు.

ఈ వడ్డీ వ్యాపారి ఆస్తి, ఆదాయాలను గురించి ఆదాయం పన్ను అధికారులు కూడా విచారణ ప్రారంభించారు.

న్యూఢిల్లీ వచ్చిన భూటాన్ రాజు జిగ్మీ వాంగ్‌చుక్‌తో చర్చలు జరుపుతున్న ప్రధాని ఇందిరా గాంధి

'గ్రామాలలో సహకారోద్యమ వ్యాప్తికి కృషి చేయాలి'

—విద్యార్థులకు రాష్ట్రపతి ఉద్బోధ

నాగపూరు- సెప్టెంబరు 14— సహకారోద్యమాన్ని దేశంలోని గ్రామ సీమలకు తీసుకొనిపోవడానికి కృషి చేయాలని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమద్ విద్యార్థులకు నేడు సలహా నిచ్చారు.

స్థానిక కళాశాల ఒకదానిలో ఒక ఉత్సవంలో ప్రసంగిస్తూ విద్యార్థులు కొందరు కూడి సహకార సంఘాలుగా ఏర్పాటై, నిర్జీత గ్రామాలను ఎంచుకొని అక్కడ నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని సలహా ఇచ్చారు. గ్రామీణులను విద్యావంతులను చేయడానికి కూడా విద్యార్థులు ప్రయత్నించాలని ఆయన సలహా ఇచ్చారు.

నిత్యావసర సరకులలో అధిక భాగాన్ని మనం తగినంతగా ఉత్పత్తి చేస్తూనే వున్నా అవి సజావుగా పంపిణీ కావడం లేదని. అందువల్ల ఈ లోపాన్ని సర్దుబాటు చేయడానికి విద్యార్థులు పూనుకోవాలని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యానికి పూర్వపు రోజులలో వలె కాక నేటి విద్యార్థులకు అనేక అవకాశాలున్నాయని. వీటిని ఉపయోగించుకొని విద్యార్థులు సద్వినియోగాన్ని. క్రమశిక్షణను పెంపొందించుకొనాలని. క్రీడలపట్లకూడా విద్యార్థులు శ్రద్ధ వహించాలని రాష్ట్రపతి సలహా ఇచ్చారు.

ఏడాదిపాటు అత్యయిక పరిస్థితి కొనసాగింపు

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సేథీ సూచన

ఉజ్జయిని, సెప్టెంబరు 14— దేశంలో అత్యయిక పరిస్థితి ఒక సంవత్సరం కొనసాగాలన్నది తన అభిప్రాయమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ చెప్పారు.

ఉజ్జయిని ప్రెస్‌క్లబ్‌లో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పాల్గొంటూ అత్యయిక పరిస్థితిని తొలగించే విషయంలోనిర్ణయం గైకొనవలసింది కేంద్ర నాయకులేనని చెప్పారు.

అత్యయిక పరిస్థితి అనంతరం ప్రతి పక్షాలలో నైతిక బలం సన్నగిల్లడానికి కారణమైన అంశం ఏమిటి అని ప్రశ్నించగా శ్రీ సేథీ ఇలా వ్యాఖ్యానించారు. ఆర్. ఎస్. ఎస్. కు చెందిన కొందరిని మినహాయిస్తే మిగిలినవారు కేవలం "హనీ" కోసం ప్రతిపక్షంలో చేరారు.

కొట్టాయం, సెప్టెంబర్ 14— వచ్చే రెండు నెలలలో సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీల నుంచి రెండు లక్షల టన్నుల నాన్ లెవీ చక్కెర లభ్యం కాగలదని. దీనిలో లక్ష టన్నులకుపైగా సహకార సంస్థల ద్వారా విడుదల చేయబడుతుందని కేంద్ర సివిల్ సప్లయిల శాఖ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి నేడిక్కడ వెల్లడించారు.

మెథనాల్ ధర తగ్గింపు

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— ప్రాణాలను కాపాడడానికి అవసరమైనమందులు, కృత్రిమ నూలు, ప్లాస్టిక్స్ ఉత్పత్తికి అవసరమైన ప్రధానమైన ముడిసరుకు మెథనాల్. ఈ ముడిసరుకు ధరను ఫెర్టిలైజర్ కార్పొరేషన్ నేడు 12.5 శాతం తగ్గించింది.

టన్ను ధర 500 రూపాయలు తగ్గింది. ఇది సెప్టెంబరు 13 నుంచి అమలులోకి వచ్చింది.

దేశం మొత్తంమీదగల ఏకైక ఉత్పత్తి సంస్థ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ సంవత్సరానికి 30 వేల టన్నుల మెథనాల్‌ను ఉత్పత్తి చేస్తున్నది.

సబ్సిడీపై కార్మికులకు 182 వేల ఇళ్ళ నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14— కార్మికులకు, సమాజంలోని బలహీనవర్గాలకు ఇళ్ళు నిర్మించే సబ్సిడీ హౌసింగ్ పథకాన్ని కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 1,82,000 ఇళ్ళు నిర్మించడం జరిగింది. 118 కోట్ల రూపాయల ఖర్చుతో 2,43,583 ఇళ్ళు నిర్మించే పథకంలో ఇది ఒక భాగం.

ఈ పథకం కింద నిర్మించే ఇండ్ల కేటాయింపును కావలసిన ఆదాయం పరిమితిని ప్రస్తుతం సడలించడం జరిగింది. నెలకు 351–500 రూపాయల సంపాదన వున్నవారుకూడా ఈ ఇళ్ళు పొందడానికి అర్హులు అవుతారు.

అయితే నెలసరి వేతనం 351 రూపాయలకు తక్కువ వున్నవారి అవసరాలు తీర్చిన తరువాతనే వీరి విషయం పరిశీలించడం జరుగుతుంది.

గృహాల నిర్మాణానికి ఇచ్చే సబ్సిడీపై విధించే వడ్డీలో 50 శాతం చొప్పున అదనపు ఛార్జీలను 351–500 రూపాయల మధ్య నెలసరి వేతనం కల్గిన వారు చెల్లించవలసి వుంటుంది.

గోదావరి వరదలో వ్యక్తి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" ఎలేకరి)

నర్సాపురం, సెప్టెంబరు 14— గత 11 వ తేదీన గోదావరి వరదలో చిక్కుకున్న పశువులను రక్షించడానికై వెళ్ళిన బందెం కొమ్యూల్ అనే 30 సంవత్సరాల వ్యక్తి వరదలో మునిగి మరణించాడు.

నర్సాపురం అసిస్టెంటు కలెక్టర్ శ్రీ రమాకాంతరెడ్డి ఈ విషయాన్ని ప్రకటించిన ఈ మృతుని కుటుంబానికి జిల్లా కలెక్టరు 1000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారని అన్నారు.

"కురుక్షేత్ర యుద్ధగాథ అభూతకల్పన మాత్రమే"

పూనా, సెప్టెంబరు 14— కురుక్షేత్రంలో మహాభారత యుద్ధం అన్నది చారిత్రిక సత్యంకాదని, అభూతకల్పన అని ప్రముఖ చరిత్రకారుడు, ఎపిగ్రాఫిస్ట్ (శాసనాలు చదవడంలో నిపుణుడు) డాక్టర్ డి.సి. సర్కార్ అభిప్రాయపడతున్నారు.

యు.ఎన్.ఐ విలేకరి జరిపిన ఇంటర్వ్యూలో ఆయన అలా అన్నారు.

మహాభారత యుద్ధం అని చెప్పబడుతున్నది. ప్రాయకంగా కుటుంబాల మధ్య లేదా అటవికుల మధ్య కొట్లాట అని, యుద్ధగీతానికి మూలమైందని, క్రమంగా శతాబ్దాలు కడచిన కొలది రకరకాల కవులు, ఆస్థాన విద్వాంసులు గోరంతలు కొండంతలు చేశారని అన్నారు.

యుద్ధానికి సంబంధించిన సాక్ష్యాధారాలు ఆసక్తికరమైన రెండు అంశాలను చెల్లదిచేస్తున్నాయి.

ఒక అంశం చేపంటే ప్రాచీన భారతీయులకు ఈ యుద్ధం ఎప్పుడు జరిగిందో ఖచ్చితంగా తెలియదు. రెండవ అంశం చేపంటే ప్రాచీన భారతీయ సాహిత్యంలో కురుక్షేత్ర యుద్ధం గురించి పెక్కుసార్లు ప్రస్తావించబడిన, అనంతరం వచ్చిన వేద వాఙ్మయంలో ప్రస్తావనే లేకపోవడం ఎబ్బెట్టుగా వుంది.

హిందూమతానికి ప్రధాన ఆలంబనమైన వేద వాఙ్మయం విష్ణుపురాణం, నారదీయం, భాగవతం, గరుడ, పద్మ, కూర్మ, వరాహలింగ, శైవ, స్కంధ, అగ్ని, బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మవైవర్త, మార్కండేయ, భవిష్య, వామన మత్స్య పురాణాలనే అష్టాదశ పురాణాలలో కూడినది.

భారత కథకు ప్రాచుర్యం లభించడంలో ఈ యుద్ధానికి తేదీ నిర్ణయించాలన్న ఆసక్తి కొందరిలో రేకెత్తిందని, ఈ ఆసక్తి సంప్రదాయాల భిన్నత్వానికి దారితీసిందని డాక్టర్ సర్కార్ అభిప్రాయపడుతున్నారు.

మహాభారత యుద్ధం జరిగిన కాలనిర్ణయంలో చరిత్రకారులు, జ్యోతిశ్శాస్త్రవేత్తలు ఎన్నడూ ఒకే అభిప్రాయానికి రాలేదని, పండితులు భిన్నమైన తేదీలు చెబుతున్నారని ఆయన అన్నారు.

రాష్ట్రంలో పొగాకు కొనుగోలుకు సహకార సంస్థ ఏర్పాటు

ముఖ్యమంత్రికి శ్రీ రఘురామయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14— కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య నేడు ముఖ్యమంత్రిని కలుసుకొని రాష్ట్రంలో పొగాకును కొనుగోలు చేసేందుకు సహకార సంస్థను ఏర్పాటు చేయవలసిన అవసరం కలదని చెప్పారు.

గుజరాత్‌లో ఇప్పటికి ఏర్పడిన సంస్థ నమూనాలో ఈ సంస్థను మన రాష్ట్రంలో నెలకొల్పవచ్చునని శ్రీ రఘురామయ్య సూచించారు.

ఈ ప్రతిపాదనను వెంటనే పరిశీలించగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

రైల్వే ప్రయాణీకుల వసతులకు 20 లక్షలు

1976–77 లో కల్పనకు

దక్షిణమధ్య రైల్వే నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 14— గత వారం జరిగిన దక్షిణ మధ్యరైల్వే వినియోగదారుల కమిటీ సమావేశం రైల్వే స్టేషన్లలో విద్యుదీకరణ, గొట్టపు బావులు, మంచినీటి సంపుల సౌకర్యం, ఆధునికమైన టాయిలెట్ల నిర్మాణానికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది.

1976–77 లో రైల్వే ప్రయాణీకుల సౌకర్యాల నిమిత్తం 20 లక్షల రూపాయలు దక్షిణ మధ్య రైల్వే ఖర్చుచేయనున్నది. ఈ ఏడాది రైల్వే ప్రయాణీకుల సౌకర్యాల కల్పనకు 14.34 లక్షల రూపాయలు కేటాయించారు.

రాష్ట్రపతి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14— రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేటి సాయంత్రం నాగపూర్‌నుంచి ఇక్కడకు వచ్చారు

దేశంలో సిమెంటు ఉత్పత్తి పెరుగుదల

కొట్టాయం, సెప్టెంబరు 14— కడచిన ఎనిమిది నెలలో దేశంలో సిమెంటు ఉత్పత్తి సంతృప్తికరంగా పెరిగిందని, రానున్న రెండు, మూడు మాసాలలో సిమెంటు కొరత సమస్యను ఇది చాలా వరకు పరిష్కరించగలదని కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి నేడిక్కడ చెప్పారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ జార్జి 1975లో మొదటి ఎనిమిదిమాసాలలో సిమెంటు ఉత్పత్తి రికార్డుస్థాయిలో 15 లక్షల టన్నులు పెరిగిందని చెప్పారు.

దేశంలోవున్న 53 సిమెంటు కర్మాగారాలలో 11 కర్మాగారాలు నూటికినూరు శాతంకన్నా ఎక్కువగా ఉత్పాదక శక్తిని సాధించాయని ఆయన అన్నారు.

విత్తనాల ప్రాజెక్టుపై సమగ్ర నివేదిక కేంద్రానికి సమర్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14—ప్రపంచం బ్యాంకి తోడ్పాటులో జాతీయ విత్తనాల సంస్థ 120 కోట్లరూపాయలతో నెలకొల్పుతున్న జాతీయ విత్తనాల ప్రాజెక్టు సమగ్ర నివేదికను లాంఛనపూర్వకమైన అనుమతి కోసం ప్రణాళికా సంఘానికి, భారత ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

ఐక్యరాజ్యసమితిని మినహాయిస్తే మొత్తం ప్రపంచంలో అతి పెద్దదయిన, అత్యుత్తమమైన విత్తనాల సంస్థను నెలకొల్పడానికి ఈ ప్రాజెక్టు ఉద్దేశిస్తున్నదని జాతీయ విత్తనాల సంస్థ చైర్మన్ డాక్టర్ డి. పి. సింగ్ తెలియచేశారు.

ఈ ప్రాజెక్టుకు అయ్యే మొత్తం వ్యయంలో 50 శాతం భరించడానికి ప్రపంచంబ్యాంకి అంగీకరించింది.

విస్తృతప్రాతిపదికపై దేశవ్యాప్తంగా వికేంద్రీకరించబడిన విత్తనాల ఉత్పత్తి ఏజెన్సీలను కలిగివుండే ఈ సంస్థ రానున్న సంవత్సరాలలో ప్రణాళికాగతంగా వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమానికి కావలసిన నాణ్యతకలిగిన విత్తనాల అవసరాలను తీర్చగలిగిన స్థాయిలో వుంటుందని డాక్టర్ సింగ్ తెలియచేశారు.

1975 సెప్టెంబర్ 15 సోమవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర
భాద్రపద శు॥ దశమి: ప॥ 9-07
పూర్వాషాఢ: ఉ॥ 7-16
వర్జ్యం: మ॥ 3-37 నుంచి 5-19 వరకు

* * *

1975 సెప్టెంబర్ 16 మంగళవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర
భాద్రపద శు॥ ఏకాదశి: ప॥ 9-36
ఉత్తరాషాఢ: ఉ॥ 8-21
వర్జ్యం: ప॥ 12-36 నుంచి 2-18వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

పేదల సముద్ధరణే ప్రధాని ఆర్థిక కార్యక్రమం లక్ష్యం'

—కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

బొంబాయి, సెప్టెంబర్ 14—దేశంలోని శ్రమజీవులకోసం "మజ్దూర్ రాజ్"ను నెలకొల్పడానికి దోహదపడే విప్లవాత్మకమైన చర్య ప్రధాన మంత్రి ప్రతిపాదించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా నిన్న ఇక్కడ భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకత్వంలోని రాష్ట్రీయ మిత మజ్దూర్ సంఘం ఏర్పాటు చేసిన ప్రదర్శనలో చెప్పాడు.

పరిశ్రమల పనిచేసేవారయినా, గ్రామాల వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే వారయినా పేదల దారిద్ర్య నిర్మూలనకు అధికారిక ప్రాముఖ్యం ఇస్తున్నారని ఆయన అన్నాడు. దేశంలో ప్రజాస్వామ్యం అనేది ఆస్తి లేనివారి కోసమేనని ఆయన అన్నాడు.

బ్యాంకులు ఇప్పుడు భాగ్యవంతులకు కాక పేదలకు డబ్బు ఇస్తాయని ఆయన చెప్పాడు.

పేదల సముద్ధరణే ప్రధాన మంత్రి కొత్త ఆర్థిక కార్యక్రమం అని ఆయన వివరించాడు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికే అత్యయిక పరిస్థితి ప్రకటన జరిగిందంటూ, ప్రజలందరి అభ్యున్నతికి కృషి చేయడానికి వీలుగా ప్రధాన మంత్రిని బలపరచవలసిందిగా కార్మిక సంఘాలను ఆయన కోరాడు.

"1975-76 లో ఆర్థిక పరిస్థితి ఆశాజనకం"

మాజీ కేంద్ర మంత్రి అంచనా

మద్రాసు, సెప్టెంబర్ 14 — 1975-76 ను భారతీయ ఆర్థిక వ్యవస్థకు అభివృద్ధియిన సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు యునైటెడ్ రెటర్స్ అసోసియేషన్ సమావేశంలో నిన్న ఇక్కడ అభివర్ణించాడు.

గత మూడు నాలుగు సంవత్సరాల కంటే భారతీయ ఆర్థిక వ్యవస్థ ప్రధాని తీసుకొన్న చర్యల ఫలితంగా ఇప్పుడు మెరుగయిందని, ధరలు, ద్రవ్యోల్బణం తగ్గాయని, అయినా ద్రవ్య, ఆర్థిక విధానాలలో క్రమశిక్షణను సడలించరాదని ఆయన అన్నాడు. డబ్బు పొదుపు రేటుతో పాటు వ్యవసాయోత్పత్తులను పెంచి, బ్యాంకులతో సహా ప్రభుత్వ వ్యయాన్ని ఉత్పత్తి వనరులకు పరిమితం చేసి పంపిణీ పద్ధతిని మెరుగుపరచడంలోనే ఈ సమస్యకు తుది పరిష్కారం కలదని ఆయన వివరించాడు. ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం దేశం ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలను పరిష్కరిస్తుందని డాక్టర్ రావు చెప్పాడు.

కనిగిరిలో రెండు హాస్టల్స్

71 మంది విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబర్ 14— ప్రకాశం జిల్లా కనిగిరిలో "కళాభారతి విద్యాపరిషత్" ఆధ్వర్యాన నడుపుతున్న డాక్టరు అంబేద్కర్ ఓరియంటల్ పాఠశాలలోని 50 మంది గిరిజన బాలబాలికలకు ఏర్పరచిన హాస్టల్‌కు ఇటీవల జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ డి. కృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ జిల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రస్తుతం పాఠశాలలో 250 మంది బాలబాలికలకు విద్యాభ్యాసం గరపుతున్నామని, వారందరు ఏనాది, లంబాడి మొదలగు వెనుకబడిన జీవనాన్ని సరిగా గడుపుకోలేని కుటుంబాల విద్యార్థులనియు, వీరి విద్యాభ్యాసానికి ప్రభుత్వం వసతులను కలుగజేయవలెనని విజ్ఞప్తి చేశాడు.

సర్వశ్రీ నిహెచ్. గుడుబ్రహ్మం, టి. గోవిందరావు, ఎం. అళ్వర్దనారాయణ, నిహెచ్. పల్లికాజునరావు, ఎస్. పిచ్చిరెడ్డి, టి. వెంకటలక్ష్మయ్య, టి. లక్ష్మీనరసింహం, నిహెచ్. వెంకట సుబ్బయ్య మొదలయినవారు మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధికి, హాస్టలు నిర్మాణానికి కృషిచేసిన శ్రీ జిల్లా వెంకటేశ్వర్లు కృషిని ప్రశంసించారు.

కనిగిరి కళాభారతి విద్యాపరిషత్తువారు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేపట్టిన 20 సూత్రాల పథకానికి తమ గిరిజనుల తరపున హార్తి పద్ధతును ప్రకటిస్తూ తీర్మానించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ పురి వెంకటరెడ్డి ఓరియంటల్ పాఠశాలలో చదువుతున్న బాలబాలికల విద్యాభ్యాసానికి పాఠ్య గ్రంథాలను పంచిపెట్టారు.

మరొక హాస్టల్

కనిగిరి జూనియర్ కాలేజీలో విద్యాభ్యాసం చేస్తున్న 21 మంది బాలబాలికలకు ప్రత్యేకంగా విద్యార్థుల మేనేజిమెంట్ హాస్టల్‌కు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ డి. కృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శ్రీ జిల్లా వెంకటేశ్వర్లు, ఎం.పి. శ్రీ పురి వెంకటరెడ్డి, శ్రీ నిహెచ్. గుడుబ్రహ్మం మొదలయినవారు మాట్లాడారు.

హాస్టల్ కొరకు అభ్యర్థన

పొదిలిలో చదువుతున్న బాలబాలికలు సుమారు 20 మంది తమకు ప్రత్యేకంగా హాస్టల్ వసతులను కల్పించవలెనని తాము వెనుకబడిన వర్గాలకు చెందినవారమని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ కృష్ణమూర్తికి అభ్యర్థించారు. అధికారి తందుకు హామీ ఇచ్చారు.

భూసార పరీక్షా కేంద్రం

ఒంగోలు, సెప్టెంబర్ 14— ఇటీవల ప్రకాశం జిల్లా కలెక్టరు శ్రీ కె. స్వామినాథన్ స్థానిక సంతపేటలో హైదరాబాద్ సహజ వనరుల అభివృద్ధి సహకార సంఘం శాఖకు ప్రారంభోత్సవం చేశారు.

సభకు ఆ సంస్థ జనరల్ మేనేజరు శ్రీ వి. వి. ఎల్. ఎన్. రావు అధ్యక్షత వహించారు. సభలో సర్వశ్రీ చెడుపు సుబ్రహ్మణ్యం, డి. నరసింహారెడ్డి, రామచంద్రరావు మొదలయినవారు మాట్లాడారు. లోటుత ఒంగోలుబ్రాంచి మేనేజరు శ్రీ డి. ఎల్. ఎన్. సింహ స్వాగతం పలికారు. చివరలో శ్రీ ఎన్.వై.వి. ప్రసాద్ వందన సమర్పణం చేశారు.

భూకంపాలను గురించి ముందుగా హెచ్చరికలు

గత పదేళ్ళలో భూ ప్రకంపనలను ముందుగానే తెలుసుకొనే విషయమై మంచి విజయాలు లభించాయి. కడిచిన కొద్ది ఏళ్ళలో ప్రకంపనశాస్త్రంలో నూతన పరిశోధన పద్ధతులు వచ్చాయి. కొన్ని కొన్ని నిర్దిష్టములైన శిలా నిర్మాణ పరిస్థితులలో భూమి భౌతిక లక్షణాలలో, భూగర్భ జలాల, గ్యాస్‌ల రసాయనిక కూర్పులలో మార్పుల గురించి అధ్యయనం జరిగింది. ఉజ్బెక్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన సీస్మాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రకంపన విజ్ఞానంలో జల, భూ, రసాయన పరిశోధన పద్ధతులు పెంపొందింపబడ్డాయి. వాటిని ఈనాడు అనేక దేశాలవాడు అనుసరిస్తున్నారు.

రాగల భూకంపాలను ముందుగానే సూచించే చాల లక్షణాలను శాస్త్రవేత్తలు కనుక్కున్నారు. ఇప్పటికి సూచికలుగా కనిపించిన లక్షణాల విశ్వసనీయత, భూకంపాలను సూచించే ఇతర లక్షణాల కోసం అన్వేషణ, భూ ప్రకంపనల కేంద్ర బిందువును గురించే ప్రయత్నం ఇవి అతి ప్రధాన కర్తవ్యాలు. భవిష్యత్తులో మరొక భూకంపం ఎప్పుడు వస్తుందో ధైర్యంగా చెప్పడానికి ఇవి తోడ్పడతాయి.

భూకంపం ఎప్పుడొస్తుందో చెప్పడమే ముఖ్యంకాదు. సమస్యలో అదొక భాగం మాత్రమే, భూకంపంరాగల సమయాన్ని ముందుగా చెప్పి ప్రాణనష్టం హెచ్చుగానో, అసలేమీ లేకుండానో చేయడం అవసరమే. అయితేకాదు. భవనాలు, నగరాలు ధ్వంసం కాకుండా చెయ్యడం కూడా ముఖ్యమే. ప్రకంపన మండలాలను గుర్తించడం ద్వారా ఇది కూడా సోవియెట్ రష్యాలో విజయవంతంగా పరిష్కరింపబడుతున్నది.

సోవియెట్ యూనియన్‌లో ప్రకంపన మండలాలను గుర్తించిన దేశ పటం ఇప్పటికే తయారు చెయ్యబడింది. ఇదొక ప్రామాణికమైన పత్రం.

డాక్టర్
వి. ఉలమోవ్

దేశంలోని డిజైన్ ఆఫీసులు, తదనిర్మాణ సంస్థలు దానిని అనుసరించాలి. ప్రకంపన మండల పటానికి కొత్త విధానాలలో కొత్త పటం తయారుచేయబడుతున్నది. దానిని ఈ ఏడాది అఖరుకు పూర్తి అవుతుంది.

ప్రస్తుతం వున్న పటంలో బలమైన ఉత్పాతాలు వచ్చే స్థలాలు మాత్రమే గుర్తించబడ్డాయి. మళ్ళీ మళ్ళీ వచ్చే అవకాశాలు, బలహీనమైన భూకంపాలు వచ్చే ప్రదేశాలూ కూడా లేవు. ఈ కొత్త పటంలో గుర్తించబడినాయి. ఉదాహరణకు, తాష్కెంట్ దేశపటం ప్రకారం పోర్స్-8— ప్రకంపనల మండలంలో వుంది. అక్కడ అంత బలమైన ప్రకంపనలు మూడేళ్ళకోమారు రావచ్చు. పోర్స్-7 ప్రకంపనలు 25 ఏళ్ళకు ఒకమారు, పోర్స్-6 వి సగటున అరు ఏళ్ళకు ఒకమారు, పోర్స్-5 వి ప్రతి సంవత్సరం, అదేవిధంగా వచ్చే అవకాశం వుంది. ఇంతకంటె బలహీనమైనవి మనుష్యులకు తెలుస్తాయి. అవి తరచుగా నెలకొకమారు వచ్చినారావచ్చు. ఇంక ప్రకంపనల పనిముట్లు సీస్మోగ్రాఫులలో నమోదుమాత్రమే అయ్యేవి ఇంచుమించు నిరంతరం పుంటూనే వుండవచ్చు. పోర్స్-7 నుంచి పైబడిన ప్రకంపనలు వచ్చే మండలాలలోనే భూకంపాలకు విలిచే ఇళ్ళు కట్టాలి. అంతకన్న తక్కువ బలంగలవాటివల్ల ఇళ్ళకు ప్రమాదం వుండదు.

పోర్స్-9 భూకంపాలు తాష్కెంట్ ప్రాంతంలో వచ్చే అవకాశం చాలా తక్కువ. మరొక వెయ్యేళ్ళలోపున రోదసి వచ్చు. కనీసం 500 ఏళ్ళకొకమారుకన్న సగటున రాదనవచ్చు. ఘోరాలు వచ్చే మండలాలలో పెద్ద పెద్ద భూకంపాలు ఎంతెంత తరచుగా వస్తాయనే విషయమై ఇంతకన్న స్పష్టమైన సమాచారం ఇప్పటికీ అందుబాటులో లేదు.

భూకంపాల గురించి అల్పవ్యవధిక, దీర్ఘవ్యవధిక పురస్సూచనల సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. అయితే, ఈనాడు మనకున్న పరిజ్ఞానాన్నిబట్టి కొత్త వేతలు సరియైన పంథానే ఎన్నుకొన్నారనాలి. మధ్య ఆసియా, దూరప్రాచ్యం, ఇతర దేశాలలో భూకంపాల గురించి చేసిన అల్ప, దీర్ఘ వ్యవధి సూచనలు దీనినే రుజువుచేస్తున్నాయి.

కొంతమంది నిపుణులు భూకంపాల గురించి పురస్సూచన అనవసరం అంటారు. దీర్ఘకాలిక పురస్సూచనలకు వారు ప్రాముఖ్యం ఇస్తారు. అప్పుడు ప్రకంపనల దృష్ట్యా క్షేమకరమైన ప్రదేశాలను ఎన్నుకొని భూకంపాలకు తట్టుకొగలిగే భవనాలు నిర్మించుకోవడం, ప్రజల ప్రాణరక్షణ సాధ్యమవుతుందని వారి దృష్టి. భూకంపాల స్వభావాన్ని, కారణాలను పరిశీలించడానికి ప్రధానమైనమార్గం అల్పకాలిక పురస్సూచకలే. కనుక వాటి ఆవశ్యకత నిరాకరింపలేము.

భూకంపాల పురస్సూచన అంతర్జాతీయ సమస్య, అనేక ఏళ్ళనుంచి గొప్ప వ్యాప్తంగా ఇందుకై పరిశోధనలు సాగుతున్నాయి. అనేక దేశాల శాస్త్రవేత్తలు సహకారంతో పనిచేసి, ఇంకా మానవ జాతికెంతో నష్టం కలిగిస్తున్న ఈ భయంకర అవస్థను తొలగించగలరు.

గుంటూరు జిల్లాలో కుంభవృష్టి వల్ల వరి, మెట్ట పంటలకు నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 14—ఈనెల 5 వ తేదీనుంచి 9 వ తేదీవరకు కురిసిన కుంభవృష్టి 20 వేల ఎకరాలలో వరి, అరువేల ఎకరాలలో మిర్చి, ప్రత్తివంటి మెట్ట పంటలు గొంతులోతు నీటిలో మునిగిపోయాయి. చినలింగాయపాలెం, వల్లూరు, లింగంగుంటపాలెం, కొండబలవారి పాలెం, గరికపాడు, భల్లుకండుపాలెం, కాకుమాను, అప్పాపురం, కొండపటూరు ఈ వరద నీటివల్ల విపరీతంగా నష్టపడ్డాయి.

రోడ్లన్నింటికి గండ్లుపడిన కారణాన పెదనందిపాడునుంచి బాపట్లకు, ఒక గ్రామంనుంచి మరొక గ్రామానికి వాహనాల రాకపోకలకు అవరోధం ఏర్పడింది.

ఈ వాన వరదకులోను సక్కవాగు, నల్లమడ, కొల్లిమర మరుగు కాలువలు పొంగి పంటలకు నష్టం కలిగించాయి.

జిల్లా కలెక్టరు శ్రీ తుంద్రయ్య పొన్నూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. సుబ్బారావు తదితర అధికారులను వెంటబెట్టుకొని వరద దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించారు. నివాస గృహాలు, రోజుకూలి కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు, బలహీనవర్గాల వారికి సహాయపడవలసిందిగా ధార్మికులకు జిల్లా కలెక్టరు విజ్ఞప్తిచేశారు.

వరదలవల్ల పంటలు కోల్పోయిన రైతులకు శిస్తు మినహాయింపు మంజూరు చేయుంచవలసిందిగాను, పేద కార్మికులకు ఆహారధాన్యాలు సప్లయి చేయించవలసిందిగాను, వ్యవసాయకూలీల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 100 రూపాయల చొప్పున వెంటనే మంజూరుచేయించవలసిందిగాను జిల్లాకలెక్టరుకు పొన్నూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. వరద దెబ్బతిన్న ప్రాంతాలలోని ప్రజల దుస్థితిని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళవలసిందిగా కూడా ఆయన కోరాడు. సక్కవాగు, నల్లమడ, కొల్లిమరుగు కాలవలకు వెంటనే మరమ్మతులుచేయించవలసిందిగాను, వరదబాధితులకు సహాయపడడానికి వీలుగా పాలకాయకుంటకు సరాసరి కాలవ త్రవ్వించవలసిందిగా కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

గుంటూరుజిల్లా పొన్నూరు డ్లాపకు కేటాయించిన అధిక రాలుబడి పథకం 910 మెట్రిక్ టన్నుల విత్తనాలలో ఇంత వరకు 480 మెట్రిక్ టన్నుల విత్తనాలు పంపిణీ చేశారని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పార్థసారథి చెప్పారు.

చేలలో నాటిన విత్తనాలు కిందటి వారం కురిసిన కుంభవృష్టివల్ల నష్టం అయ్యే ప్రమాదం కలదన్న అభిప్రాయం శ్రీ పార్థసారథి వ్యక్తం చేశారు.

నేటి నుంచి టైప్, షార్ట్‌హాండ్ పరీక్షలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 14— గుంటూరు, రేపల్లె, చీరాల, మచర్ల, బాపట్ల, పొన్నూరు, నరసరావుపేట కేంద్రాలలో టైపురైటింగ్, షార్ట్‌హాండ్ పరీక్షలు రేపటినుంచి జరుగుతాయి. ఒక్క గుంటూరు ప్రాంతంలోనే సుమారు 1,800 మంది అభ్యర్థులు ఈ పరీక్షలలో పాల్గొంటున్నారు.

గుంటూరులోని మహిళల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కె. సీతాదేవి ఈ పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంటు.

సంవత్సరం నుంచి జీతాలు రాని టీచర్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14— రాష్ట్రంలో ఉపాధి కల్పన పథకం క్రింద పనిచేస్తున్న నాలుగు వేల మంది ఉపాధ్యాయులకు సుమారు సంవత్సరం నుంచి వేతనాలు చెల్లించడంలేదని శాసనమండలి సభ్యుడు శ్రీ భుజంగరావు విద్యాశాఖ మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో తెలియజేశారు.

ఈ ఉపాధ్యాయులు రెగ్యులర్ పోస్టులలో పనిచేసేందుకు అవసరమైన పోస్టులు ఏడు మాసాలక్రితం మంజూరు చేసినప్పటికి విద్యాశాఖవారు ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయకపోవడంవల్ల అనేక మంది ఉపాధ్యాయులు ఇబ్బందులుపడుతున్నారని ఆయన విద్యామంత్రికి వివరించారు.

"ఉభయ కాంగ్రెస్ పార్టీల విలీనం అవకాశం లేదు"

—గుజరాత్ ముఖ్యమంత్రి ప్రకటన

రాజకోట, సెప్టెంబరు 14— కొత్త పాత కాంగ్రెసు పార్టీల విలీనానికి అవకాశాలులేవని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ పేర్కొన్నాడు.

ఉభయ కాంగ్రెసులు విలీనం కావాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ చేసిన సూచనపై విన్న విలేకరులు శ్రీ పటేల్ అభిప్రాయాన్ని కోరగా అటువంటి విలీనానికి అవకాశంలేదని ఆయన స్పష్టంచేశారు.

పార్టీలనుంచి చీలిపోవడం అన్న ధోరణికి తాను వ్యతిరేకినని, ప్రస్తుత పరిస్థితిలో గుజరాత్‌లో పార్టీల ఫిరాయింపుల నిరోధానికి తాను కృషి చేయగలనని ఆయన అన్నాడు.

పాతకాంగ్రెసు నుంచి 200 మంది రాజీనామా

సూరత్, సెప్టెంబర్ 14— మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ అనుచరులు 200 మంది పాతకాంగ్రెసుకు తమ సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చారు.

ఏరి రాజీనామా విషయాన్ని శ్రీ హితేంద్ర దేశాయ్ కూడా ధృవపర్చారు.

వీరంతా సహకార, పంచాయతీ రాజ్ సంస్థలలో ముఖ్యమైన పదవులను నిర్వహిస్తున్న వ్యక్తులని కూడా వెల్లడైనది.

లోక సంఘర్ష సమితికి చెందిన సభ్యులు కొందరు కూడా ఈ సమితి సభ్యత్వాలకు రాజీనామాలిచ్చి, కాంగ్రెసులో చేరుతున్నట్టు ఇక్కడకు వార్తలు అందాయి.

గవర్నర్ ఆర్డినెన్స్‌కు మహారాష్ట్ర హైకోర్టు పరిమితమైన స్టే

నాగపూరు, సెప్టెంబరు 14— ఋణాలు తిరిగి చెల్లించడంలో కొంత వెసులుబాటు కలిగిస్తూ మహారాష్ట్ర గవర్నరు ఇటీవల జారీ చేసిన ఆర్డినెన్స్‌కు బొంబాయి హైకోర్టులో నాగపూరు బెంచ్ పరిమితమైన స్టే మంజూరు చేసింది.

డివిజన్ బెంచ్‌లో జస్టిస్ మసోద్కర్, జస్టిస్ షింపి వున్నారు.

ఆర్డినెన్స్‌ను సవాలుచేస్తూ శ్రీమతి సరళాబాయి రణకా, మరి నేయరు వడ్డీ వ్యాపారస్తులు దాఖలు చేసిన రిట్ పై కోర్టు పరిమితమైన స్టే మంజూరు చేసింది.

వరద బాధితులకు తక్షణ సహాయం

ప్రభుత్వానికి పొన్నూరు సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, సెప్టెంబరు 14— వరద ముంపుకు గురైన పేద్లు దెబ్బతిన్న రైతులకు రెమిషన్ యివ్వాలని, వ్యవసాయ కార్మికులకు ఆహార ధాన్యాలు సప్లయి చేయాలని పొన్నూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. సుబ్బారావు మొన్న ఒక ప్రకటనలో రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి వందరూపాయల ఋణం మంజూరుచేయాలని కూడా ఆయన కోరారు.

సక్కవాగు, నల్లమడ, కొల్లిమర్ల మరుగు కాల్వలకు వెంటనే మరమ్మతులు చేయాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

వరద ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటించి శ్రీ సుబ్బారావు, వి. డి. ఓ. శ్రీ సీతారామరెడ్డి గతరాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు.

కొమ్మమూరు కాలువ పొడవున 10 గ్రామాలకు చెందిన 20 ఎకరాలలో వరి పైరు, అరువేల ఎకరాలలోని మిర్చి, ప్రత్తివంటి మెట్టపైర్లు దెబ్బతిన్నాయని వారు తెలియజేశారు. ఆ పొలాలన్నీ మోకాటిలోతు నీటిలో మునిగివున్నాయని అన్నారు. రోడ్లకు గండ్లు పడడంవల్ల ఒక గ్రామానికి మరొక గ్రామానికి సమస్యా కమ్యూనికేషన్లు దెబ్బతిన్నాయని వారు తెలియజేశారు.

విజయవాడ సంగీత కళాశాల అధ్యాపకుల నిరసన

విజయవాడ, సెప్టెంబర్ 14—ప్రధాన మంత్రి జాతీయ సహాయనిధికి ఒకరోజు జీతం విరాళంగా యివ్వాలని ఇక్కడి ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిర్ణయించుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ద్వారం భావనారాయణ నిన్న ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయం తెలిపారు.



కలకత్తా ఆంధ్ర అసోసియేషన్ 30 వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథి, షావారెస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. ఆచార్య ప్రసంగిస్తున్న దృశ్యం

ప్రకాశంజిల్లాలో 27 మంది పోలీస్ అధికారుల రిటైర్మెంట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 14—ప్రకాశం జిల్లా పోలీస్ సర్వీసునుంచి అసమర్థత కారణంగా ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరు, నలుగురు సబ్ ఇన్‌స్పెక్టరు, పోలీస్ కార్యాలయం మేనేజరు ఒకరు, అరుగురు హెడ్ కానిస్టేబుల్స్, 15 మంది కానిస్టేబుల్స్‌ను రిటైర్ చేశారు. వీరిలోకలిసి ఈ విధంగా ఇంతవరకు రిటైర్ చేయించిన వ్యక్తుల సంఖ్య 30 అయింది.

గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదార్ల సహకార సంఘం

పాలకవర్గం నియామకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 14— స్థానిక గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారులు. క్యూరర్ల సహకార సంఘానికి ఇటీవల ఈ కింది కొత్త పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించినది:

శ్రీ తాటిపర్తి చక్రారెడ్డి—చెయిర్మన్, శ్రీ పి. వెంకటరాయుడు—వైస్—చెయిర్మన్, శ్రీయుతులు నిహెచ్. వెంకారెడ్డి, కాకాని కోటయ్య, దామవర్ల శివరామ కృష్ణయ్య, యర్రపనేని వెంకట సుబ్బయ్య, కొల్లా వెంకటేశ్వర్లు, చెన్నుపాటి లక్ష్మీనారాయణ—డైరెక్టర్లు.

ఈ సంఘానికి కడచిన 25 సంవత్సరాలుగా అధ్యక్షులుగా శ్రీ తాటిపర్తి చక్రారెడ్డి వ్యవహరిస్తున్నారు.

మార్కెటింగ్ సంస్థ

ఒంగోలు, సెప్టెంబరు 14 — స్థానిక పొగాకు ప్రాసెసింగ్, మార్కెటింగ్ సహకార సంఘానికి ఈ కింది నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించినది.

చెయిర్మన్: శ్రీ పరదా శివరామ కృష్ణయ్య, వైస్-చెయిర్మన్: శ్రీ బొమ్మిరెడ్డి రామిరెడ్డి సర్వశ్రీ పురాల శెట్టి శింగయ్య, మన్నె శీతారామయ్య, చూడాల శ్రీరాములు, సమ్మిత్రారెడ్డి, కొణికి వెంకటసుబ్బయ్య, మారెడ్డి వెంకటరెడ్డి సభ్యులు.

కోవరేటివ్ సొసైటీస్ సీనియరు ఇన్‌స్పెక్టరు అఫిషియల్ పర్సన్‌గా వుంటారు.

దాల్వా సాగు: ప్రభుత్వం కర్తవ్యం

ఖరీఫ్ శిస్తు రెట్టింపు అయినది. లోగడ 25 రూపాయలువుంటే ఇప్పుడు 50 రూపాయలు అయినది. అలాగే దాల్వాలో సిటి తీరువా మాత్రమే రు.12-50 వుండగా ఇప్పుడు అది 50 రూపాయలు అయి, ఖరీఫ్‌తో సమానమైనది. దీనిని ప్రభుత్వం వారు శాసనం చేసేటప్పుడు రైతులు గమనించలేదు. ఆవరణలో అధికారులు వసూలుకు వచ్చేటప్పటికికాని తెలియలేదు.

1975 రాబీలో రైతులు ఎరువులను విపరీతమైన ధరలతో కొని పంటలను ఎక్కువ వండించే ఉద్దేశంలో వారి తాహతుకు మించి ఎరువులను వినియోగించి అప్పులపాలై పోయారు. సకాలంలో పరయిన సాంకేతిక సహకారం లేకపోవడంచేత పంటలకు తెగుళ్ళుపోక, అప్పులో నాలుగవ వంతుకూడా రాబట్టలేకపోయారు.

తెచ్చిన వివిధఅప్పులను తిరిగి చెల్లించడానికి రైతులు తమకువున్న ఇతర సంపదలో [illegible]

జనవాక్యం

(ఖరీఫ్)భూములను సాగుచేయడానికిగాని, ఎరువులు వేయడానికిగానివనరులనుసమీకరించుకోలేక తగినంతఎరువులు వేయకనే సాగు చేశారు.

బాపట్ల వ్యవసాయ కళాశాల సాంకేతిక నిపుణులు వచ్చి తనిఖీచేసి ఈ పంటకు కూడా "తెగుళ్ళు" రావచ్చునని, కనుక, కనీసం ఎకరాకు వంద రూపాయలైనా ఖర్చుచేసి తగు శ్రద్ధ తీసుకోవలెనని, లేకుంటే పంట సగంకూడా రైతులకు దక్కని పరిస్థితిరాగలదని హెచ్చరించారు.

ఈ పరిస్థితులలో దాల్వావేయించడానికి ప్రభుత్వంవారు ప్రయత్నాలను ప్రారంభిస్తున్నారు. కాని రైతులోకం పూర్వానుభవం దృష్ట్యా భయాందోళనలతో వున్నది.

ప్రభుత్వం వెంటనే పొద్వా పంటకు తెగుళ్ళు రాకుండా తగు సాంకేతిక సహకారాన్ని, సబ్సిడీతో మందులను సరఫరా చేయించి రైతులను ఆదుకోవలసి వస్తుంది.

కడచిన రాబీ పంట శిస్తులను మాఫీ చేయాలి.

రైతులలో విస్తృతంగా ప్రచారంచేసి ఉత్సాహవంతులైన రైతులకు మాత్రమే సరఫరా చేసి, కావలసిన సదుపాయాలను కలుగచేయ వలసిందిగా కోరుతున్నారు.

మైనేని రాజగోపాలరావు,
అధ్యక్షుడు, పంచాయతీ సమితి, దేవల్లె,
గుంటూరు జిల్లా.

చీరాల పౌరుల అగచాట్లు

ప్రకాశం జిల్లా చీరాల జనాభా 60 వేలలో 40 వేలమందికి పైగా రెక్కల కష్టంతో రోజూ చాకిరి చేసేవేగాని జరగని బలహీన వర్గాలకు చెందినవారు వున్నారు.

పట్టణం నడిబజారుల్లో కొంచెం వర్షం పడితేచాలు తటాకాలుగా మారిపోతాయి. సిమెంటు రోడ్లమీద నడిచేఅవకాశంకూడా లేదు. ఆర్.టి.సి. బస్సుస్టాండు మురికి కూపంగా మారినా ఎవరు పట్టించుకోరు.

దోమలబాధ, కుక్కలబాధ చెప్పనలవి కాకుండా వున్నది. నైట్ మరుగుకాల్వలు లేవు.

ఇంత పెద్ద పట్టణమైనా ఇంతవరకు మంచినీటి పథకం ఆలోచనలేదు. అదకం వేయగా మిగిలిన రంగునీళ్ళు పోయడం వల్ల పట్టణంలో బాలాప్రాంతాల బావులలో రంగునీటివూపే వస్తున్నదంటారు. అందువల్ల పట్టణంలోని కొన్ని ప్రాంతాలలోని బావులనీటినే మంచినీటిగా కూడా ఉపయోగిస్తారు. ఈ నీటికి రుచి అనేదేలేదు.

స్వాతంత్ర్య సమరయోధుడు "అంధ్రరత్న" విగ్రహం కూడలి ప్రదేశంలో వున్నది. కాని, చుట్టూ మనుషులు కూర్చునే వీలులేని స్థితి ఏర్పడినది.

జిల్లాలో అన్ని తాలూకాలను వెనుకబడినవిగా గుర్తించినా, ఒక శాసన సభ్యుడు, ముగ్గురు శాసన మండలి సభ్యులుగల ఈ పట్టణాన్ని, తాలూకాను అభివృద్ధి చెందినదిగా లెక్కగట్టి ప్రభుత్వం ఏకంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో భాగంలేకుండా చేయడం రద్దష్టకరం.

వేమువరపు. వెంకటేశ్వర్లు,
జర్నలిస్టు.
చీరాల.

ఏ దేశం దాడి చేసినా రక్షణదళాల సర్వసన్నద్ధత

విశాఖపట్టణంలో శ్రీ మీర్దా ప్రకటన

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

విశాఖపట్టణం, సెప్టెంబరు 13— పాకిస్తాన్‌గాని లేదా మరేదేశమైనాగాని దుర్బుద్ధితో దుస్సాహసానికి దిగి దాడి జరిపితే బుద్ధి చెప్పేందుకు ఇండియా సర్వసన్నద్ధంగా వున్నట్టు రక్షణ ఉత్పత్తుల స్టేట్ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మీర్దా నేడు ప్రకటించారు.

కడచిన యుద్ధం తరువాత పాకిస్తాన్ తన ఆయుధశక్తిని తిరిగి కూడగట్టుకోవడం ఇండియాకు తెలుసునని, ఇండియా కూడా సిద్ధంగానే వున్నదని శ్రీ మీర్దా అన్నారు.

పాకిస్తాన్ తన ఆయుధశక్తిని పెంచుకొనడానికి విదేశాల నుంచి సహాయం పొందుతున్న సంగతి తెలుసునని. ఇది యుద్ధ పాటవాన్ని పెంచడానికి దోహదం చేయదని శ్రీ మీర్దా పేర్కొన్నారు.

ఆయుధ శక్తిని పెంచుకొనడానికి పాకిస్తాన్ కృషిచేస్తున్నందువల్ల ఇండియా కూడా సిద్ధంగా వున్నదని. అయితే పాకిస్తాన్‌తోసహా అన్ని దేశాలతో మైత్రిని కాంక్షించుతున్నట్టు ఆయన స్పష్టం చేశారు.

చిత్తశుద్ధితో నిమ్లా ఒప్పందం అమలు కావాలని ఇండియా కాంక్షిస్తున్నదని అయితే పాకిస్తాన్ సహకరించడంలేదని శ్రీ మీర్దా ఆరోపించారు.

ఇండియాపై విద్వేష ప్రచారానికి పాకిస్తాన్ దిగిందని. ఇటీవల ప్రకటించిన ఆత్యయిక పరిస్థితికూడా దానికి సాధనమైందని ఆయన పేర్కొన్నారు.

రక్షణ అవసరాలకు భారత్ హెవీ ప్లేట్స్ కర్మాగారం కొన్ని పరికరాలను ఉత్పత్తి చేసిందని నొక్కిచెప్పడానికి అవసరమైన ఎస్కేప్ ప్రొపెయినింగ్ టవరుకూడా ఉత్పత్తి చేసిందని అన్నారు.

సంగ్రహ వార్తలు

సిక్కిమ్ అసెంబ్లీచే బడ్జెట్ ఆమోదం

గాంగ్టక్, సెప్టెంబరు 13— సిక్కిం అసెంబ్లీ నేడు 1975-76 సంవత్సరపు బడ్జెట్టును ఏకగ్రీవంగా ఆమోదించింది. తదుపరి సెప్టెంబరు 27 వ తేదీ వరకు వాయిదా పడింది. అంతకుముందు ముఖ్యమంత్రి కాజీ లెండుప్ దోర్జీ బడ్జెట్టుపై చర్చకు సమాధానం చెప్పారు.

పార్లమెంటు అధికారం

ఉజ్జెయిన్, సెప్టెంబరు 13— ప్రజా ప్రయోజనాల కోసం సవాలు చేసే హక్కులేని విధంగా చట్టాలుచేసే అధికారం పార్లమెంటుకు వుందని. అది సర్వాధికార సంస్థ అని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు రాష్ట్ర అభ్యుదయ రచయితల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. గత రెండు నెలలుగా తీసుకున్న అన్ని చర్యలు రాజ్యాంగ రమ్యతమైనవనికూడా ఆయన అన్నారు.

కంబోడియాకు చైనా ఆర్థిక సహాయం

టోక్యో, సెప్టెంబరు 13— యుద్ధంలో దెబ్బతిన్న కంబోడియా పునర్నిర్మాణానికి చైనా 100 కోట్ల అమెరికా డాలర్లు సహాయం చేస్తుందని పీకింగ్‌నుంచి వార్త ఇక్కడకు నేడు అందింది.

సూడాన్‌లో 185 మంది తిరుగుబాటు ఆఫీసర్ అరెస్టు

ఖర్టూమ్, సెప్టెంబరు 13— గత వారం సైన్యం పద్ధతుల్లో జరిగిన తిరుగుబాటులో పాల్గొన్నందుకు 185 మంది తిరుగుబాటు ఆఫీసర్లను, సైనికులను అరెస్టు చేసినట్టు సూడాన్ ప్రెసిడెంట్ జాఫర్ ఎల్‌నెమేరీ చెప్పారు.

రాష్ట్రపతి నాగపూర్ రాక

ముఖ్యమంత్రి ప్రభృతుల ఘన స్వాగతం

నాగపూర్, సెప్టెంబరు 14— రాష్ట్రపతి ఫక్రుద్దీన్ సతీమణితోసహా నేటి ఉదయం హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చారు.

శ్రీ ఫక్రుద్దీన్ అధికారంలోకి వచ్చిన తరువాత నాగపూర్ రావడం ఇదే మొదటిసారి.

విమానాశ్రయంవద్ద మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ వసంత్ పెద్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్‌తోసహా పలువురు రాష్ట్రపతికి ఘనస్వాగతమిచ్చారు.

విమానాశ్రయం నుంచి రాజభవన్‌కు దారిపొడవునా పది కిలోమీటర్ల వరకు ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు.

హైదరాబాద్‌లో వీడ్కోలు

హైదరాబాద్, సెప్టెంబరు 14— దక్షిణాది రాష్ట్రాలలో ప్రధాన కేంద్రమైన బొల్లారంలో రాష్ట్రపతి 18 రోజులు విడిది చేసిన అనంతరం నేటి ఉదయం ఇక్కడనుంచి వైమానిక దళానికి చెందిన విమానంలో నాగపూర్ వెళ్ళారు.

విమానాశ్రయంలో రాష్ట్రపతికి గవర్నరు శ్రీ ఓబుల్‌రెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రివర్గ సహచరులు పలువురు ప్రముఖులు వీడ్కోలు చెప్పారు.



హైదరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రిలోని "ఐ బ్యాంకి" ఉత్సవాలలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి, ఆరోగ్య మంత్రి శ్రీ రాజమల్లు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాసులను ఫొటోలో చూడవచ్చు

వచ్చేవారంలో పోర్చుగల్ నూతన మంత్రివర్గం

—ప్రధాని అజివిడో ప్రకటన

లిస్బన్, సెప్టెంబరు 14— తన నూతన మంత్రివర్గాన్ని వచ్చేవారం ప్రారంభంలో ప్రకటించగలనని పోర్చుగల్ ప్రధానిగా నియమితులైన అజివిడో ప్రకటించాడు.

నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందిగా ప్రెసిడెంట్ గోమెజ్ తనను కోరిన రెండువారాల అనంతరం నిన్న అజివిడో టెలివిజన్‌లో ప్రసంగిస్తూ, నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడంలో కొన్ని చిక్కులు ఎదురవుతున్నాయని. అయినా, దేశంలో శాంతి భద్రతలను, ప్రజాస్వామ్య స్వేచ్ఛలను తాను పరిరక్షించగలనని ఆయన హామీ నిచ్చాడు.

నూతన మంత్రివర్గంలో సైన్యానికి చెందిన కొందరు, దేశంలోని మూడురాజకీయ పక్షాల ప్రతినిధులు ఉండగలరని ఆయన అన్నారు.

గుడిసెలవాసులకు ఇళ్ల స్థలాల పట్టాలు

కర్నూలులో మంత్రికి విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, సెప్టెంబరు 14— కర్నూలు పట్టణంలోని బాపూజీ గుడిసెలవాసుల సంఘం అధ్యక్షుడు శ్రీ సుంకన్న, కార్యదర్శి శ్రీ ఏసుదాసు రాష్ట్ర మంత్రి శ్రీ డి. మునుస్వామికి అందచేసిన విజ్ఞాపనపత్రంలో తాము గత 25 సంవత్సరాలక్రితంగుడిసెలువేసుకొని నివసిస్తున్న స్థలాలకు ఇంకా పట్టాలు ఇవ్వలేదని తెలుపుతూ, వాటిని త్వరలో ఇప్పించాలని కోరారు.

ఈ గుడిసెలవాసులలో సుమారు 800 మంది మునిసిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్యంపనివారనివారు పేర్కొన్నారు.

తాము నివసిస్తున్న స్థలాలను అనంతపురానికి చెందిన మునిసత్తుం ఇటీవల ఖరీదుచేసిన విషయాన్ని మంత్రి దృష్టికి తెస్తూ, ఈ విక్రయంవల్ల తాము ఆ స్థలాలను ఖాళీచేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నట్టు వారు మెమొరాండంలో తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయ దినోత్సవం

మొన్న ఇక్కడ జరిగిన ఉపాధ్యాయ దినోత్సవానికి కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ కె. కోసలరామ్ అధ్యక్షత వహిస్తూ, పిల్లలను దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిందిగా ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

సభలో ఆత్మకూరు సమితి అధ్యక్షుడు శ్రీ జి. నాగలక్ష్మిరెడ్డి, కర్నూలు ప్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్ పద్మావతి, ద్రోణాచలం సమితి వి.డి.ఓ. శ్రీ శివారెడ్డి, శ్రీయుతులు బి. నాగభూషణచెట్టి, మహ్మద్ అబ్దుల్ సలాంఖాన్ మాట్లాడారు.

తొలుత జిల్లా విద్యా శాఖాధికారిణి జోషి కృపాబాయి సభికులకు స్వాగతం చెప్పారు.

సభలో కలెక్టరు శ్రీ కె. కోసలరామ్ జిల్లాలోని 36 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.

సన్మానితుల తరఫున ఎమ్మిగనూరు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ రామమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రామచంద్ర విశ్వే ప్రముఖులు పంపిన సందేశాలను చదివారు.

శ్రీ వి. డి. దేవదాసం వందన సమర్పణ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి.

అసభ్యకరమైన సినిమా పోస్టర్లపై ఆంక్షలు

మద్రాసు, సెప్టెంబరు 13— సినీ నటీమణుల పోస్టర్లు, హోర్డింగులు అసభ్యకరంగా వుండడంపై దక్షిణాదిలో ఆంక్షలు విధించారు.

దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి ఇక్కడ ఏర్పాటు చేసిన దక్షిణ భారత చలనచిత్ర నిర్మాతల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం చేశారు.

వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ డి. రామానుజం నేడు యు. ఎన్. ఐ విలేకరితో మాట్లాడుతూ ఈ ఆంక్షలు వార్తా పత్రికలు, వారపత్రికలకు సప్లయిచేసే స్టిల్ ఫొటోగ్రాఫ్‌లకు కూడా వర్తిస్తాయని చెప్పారు.

శ్రీ సంజయ్ గాంధీచే బీహార్ వరద బాధిత ప్రాంతాల పరిశీలన

పాట్నా, సెప్టెంబరు 13— శ్రీసంజయ్ గాంధి, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథమిశ్రా, పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ సీతారామ్ కేసరితోపాటు నేడు బీహార్‌లో వరద దెబ్బతిన్న ప్రాంతాలను విమానం నుంచి చూశారు.

పాట్నా నగరంలోని వివిధ ప్రాంతాల మురుగునీటి పారుదల సమస్యలు, పారుదల సౌకర్యాలుగల ప్రదేశాల గురించి రాష్ట్ర గృహనిర్మాణ వ్యవహారాల బోర్డు చైర్మన్ శ్రీ ప్రభాన్‌ఝా ప్రసాద్‌తో శ్రీ సంజయ్‌గాంధి సంభాషించారు. అనంతరం ఆయన శ్రీ సీతారామ్ కేసరితో ఢిల్లీ వెళ్ళారు.

2 కోట్లతో గుంటూరు జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి

—స్టేట్ బ్యాంకి ఉన్నతాధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 14— గుంటూరు జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయల పెట్టుబడితో త్వరలో ఒక పథకాన్ని ప్రవేశపెడుతున్నట్టు స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. సి. నాగర్ నేడిక్కడ వెల్లడించారు.

గుంటూరు జిల్లాలో స్టేట్ బ్యాంకి బ్రాంచీలు డిపాజిట్లకన్న ఎక్కువ మొత్తాలను ఋణాలుగా అన్ని రంగాలకు అందచేశాయని సెప్టెంబర్ ఒకటవ తేదీనాటికి ఈ జిల్లాలోని బ్యాంకిబ్రాంచీలలో మొత్తం 1336లక్షల రూపాయలు ఋణాలుఇవ్వగా 1160 లక్షల మేరకు డిపాజిట్లు వున్నాయని శ్రీ నాగర్ చెప్పారు.

ఋణాలుగా ఇచ్చిన 1336 లక్షలలో 693 లక్షల రూపాయలు వ్యవసాయం, లఘు పరిశ్రమలు, స్వయం ఉపాధి కల్పనా పథకాలు వంటి ప్రాధాన్యత కల్గిన రంగాలకు ఇవ్వడం జరిగిందని. మొత్తం రాష్ట్రంలో అన్ని రంగాలకు కలిపి 123 కోట్ల రూపాయలు ఇవ్వగా, వ్యవసాయ రంగానికి 27 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

1965 లో ప్రభుత్వ సంస్థలలో పెట్టుబడులు 30 కోట్లు. బ్యాంకి శాఖలు 62. డిపాజిట్లు 21 కోట్లు. ఋణాలు 12 కోట్లు వుండగా 1975 లో బ్యాంకి శాఖల సంఖ్య 370 కు. డిపాజిట్లు 125 కోట్లకు, అడ్వాన్సులు 123 కోట్లకు పెరిగాయని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఆర్థిక సహాయం అందచేయబడిన 25000 లఘు పరిశ్రమలలో 10000 పరిశ్రమలకు బ్యాంకులు ఆర్థిక సహాయాన్ని అందించాయని. వీటిలో రెండు వేల పరిశ్రమలకు స్టేట్ బ్యాంకి ఆర్థిక సహాయాన్ని అందచేసిందని ఆయన చెప్పారు.

డిపాజిట్లకై ఎక్కువ వడ్డీలు ముట్టచెప్పగలమని అంటూ వివిధ బ్యాంకులు చేస్తున్న ప్రకటనలను, ప్రచారాలను ప్రస్తావిస్తూ, రిజర్వు బ్యాంకి నిబంధనల ప్రకారం ఇండియాలోని ఏ బ్యాంకికూడా పదిశాతంకన్నా ఎక్కువ వడ్డీ చెల్లించడాలదని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో మరొక 20 బ్రాంచీలు తెరిచే పథకం ఒకటి వున్నదని. గుంటూరు జిల్లాలోని పేరేచర్ల, కాకుమానులలో రెండు బ్రాంచీలు ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మారోరియం బ్యాంకులకు వర్తించదని. ఉద్యోగులు, వారి సంఘాలే మేనేజ్‌మెంటుతో సహకరిస్తున్నందున ఏ ఉద్యోగికైనాకూడా ఆత్యయిక పరిస్థితిలో చర్యకైకొనవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేయని టెలివిజన్ సెట్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 14— మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 96 టెలివిజన్ సెట్లు వుండగా, వాటిలో 40 సెట్లు ప్రస్తుతం పనిచేయడంలేదు.

అయిదవ తేదీన నాగర్ కర్నూలులో టెలివిజన్ నిర్వహణ ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ గుడుదరణం ఈ విషయం తెలియచేశారు.

చెడిపోయిన టెలివిజన్‌సెట్లు కొద్ది రోజులలో పనిచేయగలవని. పనిచేయని సెట్ల విషయమై ఫిర్యాదు చేయాలని ఆయన చెప్పారు.

టెలివిజన్ నిర్వహణ ఉపకేంద్రానికి నాగర్ కర్నూలు మునిసిపల్ మేజిస్ట్రేటు శ్రీ పి. భూమయ్య ప్రారంభోత్సవం చేశారు.

శ్రీలంకనుంచి విద్యుచ్ఛక్తి దిగుమతి

తమిళనాడు మంత్రి వివరణ

మద్రాసు, సెప్టెంబర్ 14— పరస్పర ప్రయోజనాల నిమిత్తం విద్యుచ్ఛక్తిని మార్పిడి చేసుకునేందుకు వీలుగా ఇండియా, శ్రీలంకలలోని విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లను కలపేందుకు 40 కోట్ల రూపాయలు అవసరమని తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎస్.బి. సాదిక్ పాషా నేడిక్కడ చెప్పారు.

విద్యుచ్ఛక్తిపై ఒక గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ పాషా, రెండు దేశాల మధ్య పవర్ గ్రిడ్‌లను కలపడంలో సాధ్యాసాధ్యాలని పేర్కొంటూ దీనివల్ల భారత ప్రభుత్వం అంగీకరించిందని. శ్రీలంక నుంచి విద్యుచ్ఛక్తి దిగుమతి చేసుకొనడం ఈ ప్రాంతానికి చాలా అవసరమని చెప్పారు.

టాంజానియాకు డీసెల్ ఇంజన్ల ఎగుమతి

వారణాసి, సెప్టెంబర్ 14— టాంజానియాకు 15 డీసెల్ రైలు ఇంజన్లను విక్రయించడంలో ఏడు కోట్ల మేరకు విదేశీ మారకద్రవ్యం రాగలదని ఇక్కడి డీసెల్ లోకోమోటివ్ వర్క్సు సంస్థ భావిస్తున్నది.

ఇటీవలే టాంజానియా నుంచి తమకు ఆర్డరు అందిందని. నిరియా, దక్షిణ, ఉత్తర కొరియాలు, నైజీరియా, టర్కీ, బ్రెజిల్, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచికూడా అద్యతనభావిలో ఆర్డర్లు రాగలవని అనుకుంటున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వినోబా ఆరోగ్యం పరిస్థితి: మహారాష్ట్ర ముఖ్యమంత్రి పరామర్శ

పౌనార్, సెప్టెంబరు 14— మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ నేడు ఆచార్య వినోబా భావేను కలుసుకుని ఆయన ఆరోగ్యాన్ని గురించి పరామర్శించారు. శ్రీ చవాన్ శ్రీ భావేతో పది నిమిషాలు గడిపారు.

శ్రీ భావేకు చికిత్స చేస్తున్న డాక్టర్లు ఆయన త్వరగా కోలుకుంటున్నారన్న విషయం తెలుపగా శ్రీ చవాన్ సంతృప్తిని వ్యక్తంచేశారు.

శ్రీ వినోబా భావే ఆరోగ్యం ఇప్పుడు బాగున్నదని డాక్టర్లు చెప్పారు.

125 లక్షల మేరకు కర్నూల్ సెంట్రల్ బ్యాంకిచే స్వల్పకాలిక ఋణాలు

('ఆంధ్రజ్యోతి' విలేకరి)

కర్నూలు, సెప్టెంబర్ 14— కర్నూలు కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఇప్పటి వరకు 140 లక్షల రూపాయల మేరకు స్వల్పకాలిక ఋణాలను రైతులకు మంజూరు చేసినట్టు జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ శ్రీ కె. రామకృష్ణారావు పత్రికల వారికి చెప్పారు.

అసలు లక్ష్యం 125 లక్షలు మాత్రమేనని చెబుతూ సెప్టెంబరు 15 వ తేదీనాటికి మరి 15 లక్షల రూపాయలు మంజూరు చేయాలని సంకల్పించినట్టు శ్రీ రామకృష్ణారావు వెల్లడించారు.

కోయిలకుంట్లలో మినీ సూపర్ బజార్

డోన్, కోయిలకుంట్ల, నందికొట్కూర్‌లలో "మినీ సూపర్‌బజార్"లు ఏర్పాటు చేయనున్నట్టు ఆయన వెల్లడించారు.

త్వరలో విశాఖ కేంద్రం నుంచి వ్యవసాయ కార్యక్రమాల ప్రసారం

విశాఖపట్నం, సెప్టెంబర్ 14— ఈ సంవత్సరం వ్యవసాయ, నిత్యజీవన సమస్యల ప్రసార విభాగాలు ప్రారంభించాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఎంపిక చేసిన ఎనిమిది కేంద్రాలలో విశాఖపట్నంరేడియో కేంద్రం ఒకటిని ఇక్కడ అధికారిత్యా తెలిసింది.

ఇప్పటి వరకు ఈ రెండు కార్యక్రమాలను హైదరాబాద్, విజయవాడ కేంద్రాల నుంచి ప్రసారం చేస్తుండగా విశాఖ కేంద్రం రిలే చేస్తున్నది.

పోర్టులెయిర్‌లో పనిచేస్తున్న శ్రీ వెంకటేశ్వర్లును అక్కడ నుంచి బదిలీచేసి శ్రీ బాలగుడుమూరి స్థానంలో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం డైరెక్టర్‌గా నియమించినట్టు శ్రీ బాలగుడుమూరిని బెంగుళూరు కేంద్రానికి బదిలీ చేసినట్టు తెలుస్తున్నది.

విశాఖపట్నం కేంద్రంలోని ప్రస్తుత డైరెక్టరు రిటైర్ కావడానికి నెలవులో వెళుతున్నందున కొత్త డైరెక్టర్‌ను నియమిస్తున్నట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో గ్రామీణ సహకార సంఘాలు సగానికి తగ్గింపు

బలహీనవర్గాలకు సమర్థమైన సేవలకోసం ప్రభుత్వం నిశ్చయించినట్టు రిజిస్ట్రార్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13— బలహీన వర్గాలు, సన్నకారు రైతులకు సమగ్ర సమర్థంగా సహాయ పడేందుకు వీలుగా రాష్ట్రంలోగల 1400 గ్రామీణ సహకార సంఘాలను 700లకు తగ్గించి పటిష్టం చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని సహకార సంఘాల రిజిస్ట్రార్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఉపాధికల్పనా పథకంక్రింద పెట్రోలు లైసెన్స్ పదివేల నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం సహకార రంగంలోని వ్యాపారులకు చేపట్టిన శిక్షణ తరగతుల స్నాతకోత్సవంలో శ్రీ లక్ష్మిరెడ్డి ఈ విషయం వెల్లడిచేశారు.

రాష్ట్ర సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు హైదరాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బోడ్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

సహకార సంఘాలకు దరఖాస్తు పెట్టుకున్న అభ్యర్థికి తప్పనిసరిగా సభ్యత్వం ఇచ్చే విధంగా చట్టాన్ని సవరించడం జరుగుతుందని శ్రీ లక్ష్మిరెడ్డి తెలియజేశారు.

నిత్యావసర వస్తువులు గ్రామీణ ప్రాంతాలకు సక్రమంగా సరఫరా చేసేందుకు ప్రయోగాత్మకంగా ప్రతిజిల్లాలో పది సహకార సంఘాలను ఎన్నుకొనగలమని రిజిస్ట్రార్ తెలియజేశారు.

సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ కె. మనోహరరావు స్వల్పకాలిక శిక్షణా విధానాన్ని సమీక్షించారు.

సబ్ రిజిస్ట్రార్ శ్రీ కె. రామకృష్ణారెడ్డి వందన సమర్పణతో సభముగిసింది.

కల్తీనేరానికి ఐస్ పార్లర్ యజమానికి రెండేళ్ళ కఠిన శిక్ష

విజయవాడ, సెప్టెంబరు 13— ముక్కామల కృష్ణమూర్తి అనే ఐస్ పార్లర్ యజమానికి కల్తీ నేరంపై రెండు సంవత్సరాల కఠిన జైలుశిక్ష, రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ నాలుగవ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ నిన్న తీర్పు చెప్పారు. మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. మల్లికార్జునరావు కేసు పెట్టారు.

నిర్మాణ కార్యక్రమాలలో ప్రభుత్వానికి స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు

రాష్ట్రపతి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 14— వ్యవసాయ అభివృద్ధిని పెంచడం, నిత్యావసర వస్తువులను సమకూర్చే చేయడం లాంటి నిర్మాణ కార్యక్రమాలలో ప్రభుత్వానికి తోడ్పడవలసిందని రోటరీ క్లబ్ వంటి స్వయం సేవా సంస్థలకు రాష్ట్రపతి ఫక్రుద్దీన్ విజ్ఞప్తిచేశారు.

ఆయన నిన్న సాయంత్రం ఇక్కడ నగరంలోని రోటరీక్లబ్బుల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ అలా అన్నారు.

నగరాలు, పట్టణాలలో లభ్యమయ్యే నిత్యావసర వస్తువులు స్వయంగా సమకూర్చే చేయడానికిగాను సహకార సంఘాలను ప్రారంభించడంలో రోటరీ క్లబ్బులు, అలాంటి సంస్థలు తోడ్పడాలని ఆయన అన్నారు.

రోటరీలాంటి సంస్థలు పెక్కురంగాలలో పని చేయగల్గిన ప్రస్తుత పరిస్థితులలో సహకార సంఘాలను ప్రారంభించడంలో తోడ్పడడం ప్రధానం. తక్షణావసరమని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

ప్రతి కుటుంబానికి అందుబాటులో వుండే విధంగా ప్రతి ప్రాంతంలోను సహకార సంఘం సముదాయం ఏర్పడాలని కూడా రాష్ట్రపతి అన్నారు.

తొలుత జంటనగరాలలోని వివిధ రోటరీ క్లబ్బుల ప్రతినిధులు తమ క్లబ్బుల తరఫున రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

అహమ్మదాబాద్‌నుంచి ఢిల్లీకి రైళ్ళ రద్దు

అహమ్మదాబాద్, సెప్టెంబరు 14— మెహసానా అబూరోడ్ సెక్షన్‌ల మధ్య భారీ వర్షాల ఫలితంగా రైలుమార్గం చెడిపోయినందువల్ల పశ్చిమ 20 వ తేదీ వరకు ఇక్కడ నుంచి ఢిల్లీ, ఆగ్రా, భుజ్‌లకు వెళ్ళే రైళ్ళను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు ప్రకటించారు.

మెహసానా సెక్షన్‌లో ఒక రైలు వంతెనకూడా దెబ్బతిన్నదని. మరమ్మతు పనులు చురుకుగానే సాగుతున్నా ఇవి పూర్తి కావడానికి అనుకున్నదానికంటె ఎక్కువ వ్యవధి అవసరం కావచ్చునని వీరు వివరించారు.

సంధ్యాలలో విద్యార్థినులకు సంగీతం పోటీలు

సంధ్యాల, సెప్టెంబరు 14— కర్నూలు జిల్లా సంధ్యాల రోటరీ క్లబ్బువారు ఇటీవల ప్రెసిడెంటు శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతన సభ జరిపారు. శ్రీ కె. గోపాల కృష్ణయ్య "ప్రణవ స్వరూపం" గురించి ప్రసంగించారు.

స్థానిక ప్రభుత్వ ఆడపిల్లల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు కర్నాటక సంగీతంలో పోటీలను నిర్వహించి, రోటరీక్లబ్బు పతకాలకు బహుమతులను అందచేశారు.

శ్రీ తాళ్ళపల్లె వీరయ్యశెట్టి జన్మదిన సుభాకాంక్షల పేరిట క్లబ్బు సంయుక్త కార్యదర్శి శ్రీ విజయకుమార్ వందన సమర్పణం చేశారు.

రాజమండ్రిలో 70 వేల రూపాయల నగల అపహరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 13— గత వారంలో స్థానిక రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీ లోడా శ్రీరామ నరసింహం కుటుంబం బయటపూరికి వెళ్ళిన సమయంలో సుమారు 70 వేల రూపాయల విలువగల 178 సావరిన్ల తూకంగల బంగారు నగలు దొంగలుపడి దోచుకుపోయారని తెలుస్తున్నది.

స్టూవర్టుపురంకు చెందిన నేరస్తులు ఈ దొంగతనం చేసివుంటారని అనుమానిస్తున్నారు.

పదిరోజుల భారీవర్షాలకు మెట్ట మాగాణి పైర్లు ధ్వంసం

—పశ్చిమ గోదావరిజిల్లాలో బీభత్సం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, సెప్టెంబరు 13— ఈ నెల ఒకటినుంచి పదవ తేదీవరకు కురిసిన 128 మిల్లీ మీటర్ల భారీవర్షాలకు పశ్చిమ గోదావరి జిల్లా ఎర్రకాల్వ, కొవ్వాడ కాల్వలకు వరదలురాగా సమీక్షగూడెం సమితికి చెందిన సుమారు అయిదు వేల ఎకరాల వరిచేలు ముంపుకు గురయిపోయాయి.

వారంరోజులలో చేలలోని నీటిని తొలిగండకపోతే వరిచేలు పూర్తిగా కుళ్ళిపోయే ప్రమాదం వున్నది.

పాలు పోసుకుని ఇప్పుడిప్పుడే గింజకడుతున్న "తెల్లహంస", "ఎం.టి.ఇ. 36. 26" వరి నీట మునిగిపోవడంవల్ల, వరి కంపలనుంచి మొక్కలు మొలకెత్తుతున్నాయి.

మెట్టప్రాంతాలైన చిట్టియాల, అన్నదేవరపేట, గూటాల ప్రాంతాలలోని వరిచేలు కూడా వర్షపునీటి ముంపుకు గురయాయి.

సముద్రప్రాంతమైన నరసాపురం ఉప్పుచేడుకు దగ్గరగా వున్న ఆకివీడు ప్రాంతపు వరిచేలు పూర్తిగా నీట మునిగి వున్నాయని వార్తలు అందాయి.

కొయ్యలగూడెం, గోపాలపురం, పోలవరంతాలూకాలకు చెందిన మెట్టపైరులు ముఖ్యంగా నువ్వు, పొగాకు, మిర్చి పూర్తిగా నాశనమైపోయాయి.

మెట్ట పంటలు కనుక దెబ్బతింటే రైతుల అవసరాలను పురస్కరించుకొని వీటినాలు సరఫరా చేయగలమని, లేకపోతే మరొక రకం పండించేందుకు రైతులకు తగు ప్రోత్సాహం కల్పించగలమని జిల్లా వ్యవసాయ శాఖాధికారులు అంటున్నారు.

రాష్ట్రపతి విజ్ఞప్తి

30 లక్షలతో షెడ్యూల్డ్ కులాలసంక్షేమ పథకాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 13— కృష్ణా జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘాలు ఈ సంవత్సరం 15 వేల మంది షెడ్యూల్డు కులాల ప్రజల ప్రయోజనాన్ని ఆశించి పది పథకాలను చేపడుతున్నాయి. వీటికి 30 లక్షల రూపాయలు వ్యయం అవుతుంది.

కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. సంతానం నిన్న ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయం తెలియచేశారు.

ఈ పథకాలకు పెట్టుబడి వాటా ధనం కింద షెడ్యూల్డ్ కులాల సంక్షేమంకోసం పంచాయతీరాజ్ సంస్థల నిధులలో ప్రత్యేకించిన 15 శాతం నిధుల నుంచి 5.72 లక్షలను వినియోగిస్తారు. మిగతా ధనం- విజయవాడ సహకార కేంద్ర బ్యాంకు, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు, ఆంధ్ర బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు, సెంట్రల్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, బరోడా బ్యాంకు, యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర పెట్టుబడి పెడతాయి.

ఈ పథకాల కింద పాడి పశువుల పంపకం, పందుల పెంపకం, బుట్టల అల్లిక, కేర్లింగ్, కుట్టుమిషన్‌ల పంపిణీ, గొర్రెల పెంపకం, బా

సూళ్ళూరుపేటలో త్వరలో తెల్లసిమెంటు ఫ్యాక్టరీ

పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, సెప్టెంబరు 14— ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య సరిహద్దులో జాతీయ రహదారిలో పున్నపొన్నంగాడు గ్రామంలో పారిశ్రామికాభివృద్ధి వాటికకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి శంకుస్థాపన చేశారు.

రొట్టెలు, బిస్కెట్లు, బస్ ఫ్యాక్టరీ, పేపరు స్ట్రాస్, వార్నిషు బ్రష్‌లు మొదలైన పరిశ్రమలు స్థాపింపగోరేవారికి 32 ప్లాట్లు కేటాయించడానికి సంకల్పించారు.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. వి. రామారావు తొలుత స్వాగతంచెబుతూ, 15 శాతం సబ్సిడీతో సహా అన్నిరకాల సౌకర్యాల కల్పనకు పరిశ్రమల శాఖ సిద్ధంగా వున్నదని, ఆసక్తి వున్నవారు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని పేర్కొన్నారు.

మూడుకోట్ల రూపాయల పెట్టుబడితో సత్యవీడు వద్ద చర్మ పరిశ్రమలు మూడేండ్లలో పూర్తికాగలవని ఆయన అన్నారు. ఈ పరిశ్రమలలో 3500 కుటుంబాలకు ఉపాధి సౌకర్యం లభించగలదనికూడా ఆయన చెప్పారు.

పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలకు విద్యుత్ సరఫరా చేయడానికి వీలుగా సరిహద్దు గ్రామాలైన పొన్నంపాడు, రామపురంలకు విద్యుత్ సౌకర్యం త్వరలో కల్పించడం జరుగుతుందని చెప్పారు.

మద్రాసు, తదితర రాష్ట్రాలనుంచి మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకువచ్చేవారికి ప్రోత్సాహం ఇవ్వవలసిందని, సాయపడవలసిందని, ఆయన స్థానికనాయకులకు విజ్ఞప్తిచేశారు.

సభకు అధ్యక్షత వహించిన సూళ్ళూరుపేట సమితి అధ్యక్షుడు శ్రీ పేరారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గ్రామాల సమస్యలను వివరించారు.

ఈ పథకాన్ని త్వరితగతిన మంజూరు చేసినందుకు శ్రీయుతులు పి. వెంకటసుబ్బయ్య, ఎన్.శ్రీనివాసులురెడ్డి ముఖ్యమంత్రికి, పరిశ్రమల మంత్రికి తమ ప్రసంగాలలో కృతజ్ఞతలు తెలియచేశారు.

మంత్రి గ్రామానికి వచ్చిన వెంటనే శ్రీ కృష్ణయ్య నాయుడు ఆయనకు స్వాగతంచెప్పి మంత్రి గౌరవార్థం తేనీటి విందు ఏర్పాటు చేశారు.

15 కోట్ల రూపాయల పెట్టుబడితో త్వరలో సూళ్ళూరుపేట వద్ద కాస్టిక్‌సోడా ఫ్యాక్టరీ, తెల్లసిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నట్టు పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి ప్రకటించారు.

పెన్నంగాడ్ ఇండస్ట్రియల్ ఏరియా మద్రాసుకు 54 కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారికి పశ్చిమంగా వుంది. ఇది శ్రీహరికోట రాకెట్ ప్రయోగకేంద్రానికి చాలా దగ్గరలో వుంది.

వేడుకసగ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. వెంకట్రాపులు, హిందుస్థాన్ వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ జి.ఆర్. రావు, శ్రీ పి. వి. రామచంద్ర ప్రభృతులు ప్రసంగించారు.

రాజమండ్రిలో ఆదాయపు పన్ను అధికారుల దాడులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 14— కడచిన గురువారం ఇక్కడి గుండువారి వీధిలోవున్న ఒకమార్వాడీఇంటిపై స్థానిక ఆదాయపు పన్ను, సెంట్రల్ ఎక్సయిజ్ అధికారులు సంయుక్తంగా దాడిజరిపి 18 వేల రూపాయలు విలువచేసే బంగారాన్ని, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంలోనే అధికారులు కొన్ని పత్రాలను కూడా వశపరచుకున్నారు.

ఇచ్ఛాపురంలో నిఘా విభాగం దాడులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబర్ 14— శ్రీకాకుళంజిల్లాలోని ఇచ్ఛాపురంలో నిఘా విభాగం అధికారులు మొన్నసాని దానయ్య అండ్ సన్స్‌కు చెందిన బియ్యపు దుకాణంపై దాడిచేసి 118 క్వింటాళ్ళకుపైగా బియ్యం, 25 క్వింటాళ్ళ నూకలు వశపరచుకున్నారు. ఈ సందర్భంగా కొరాడ కామేశ్వరరావు అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

ఇచ్ఛాపురంలోనే వజ్జరపులక్ష్మణరావుకు చెందిన దుకాణంపై అధికారులు దాడిజరిపి 31 వేల రూపాయలు ఖరీదుచేసే 148 క్వింటాళ్ళకుపైగా బియ్యాన్ని వశపరచుకుని, రమణారావు అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

భీమునిపట్నం సమితిలో అవభృధ్ధి కార్యక్రమాలు

భీమునిపట్నం పంచాయతీ సమితికి చెందిన రెండవ స్థాయీ సంఘం శ్రీ పద్మనాభరాజు అధ్యక్షతన సమావేశమై, మంచినీటి దావులు త్రవ్వడానికి 47 వేల రూపాయలు, హరిజన కాలనీలలో అప్రోచ్ రోడ్లు నిర్మాణానికి 73,300 రూపాయలు మంజూరు చేసింది.

కోడుకొండ, రామవాపురం గ్రామాలలోని హరిజన కాలనీలలో రెండు పాఠశాల భవనాలను కూడా నిర్మించడం జరుగుతుంది.

మైనర్ ఇరిగేషన్ పథకాలకు 62,000 రూపాయలు కేటాయించారు.

సమితిలోని రెండు గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యాల కల్పనకై 7,550 రూపాయలు కేటాయించారు.

సమితిలోని మొత్తం 26 గ్రామ పంచాయతీలలోను పన్నులు సూటికి నూరు శాతం వసూలు అయ్యాయి.

అయిదు కొత్త లైట్‌హౌస్‌ల నిర్మాణం త్వరలో పూర్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— కొత్తగా ఏర్పాటు చేస్తున్న అయిదు లైట్‌హౌస్‌ల నిర్మాణం ఆశారీదశలో వుందని, ప్రస్తుత సంవత్సరంలో అవి పనిచేయడం ప్రారంభిస్తాయని భావిస్తున్నారు.

అందులో రెండు లైట్‌హౌస్‌లు అండమాన్‌దీవులలోను, ఒకటి లక్షదీవుల దీవిలోనూ, కేరళ, గోవాలలో ఒక్కొక్కటి నిర్మాణంలో వున్నట్లు నిన్న విడుదలచేసిన అధికార ప్రకటనలో తెలియచేశారు.

వీటికితోడు 2.14 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 19 కొత్త లైట్ హౌస్‌ల నిర్మాణం కొనసాగుతున్నది.

ఈ లైట్ హౌస్‌ల నిర్మాణంవల్ల గుజరాత్, గోవా, కేరళ, తమిళనాడు ఆంధ్రప్రదేశ్, లక్షద్వీపాలు, అండమాన్స్‌లో నౌకా రవాణా సౌకర్యాలు పటిష్ఠమౌతాయి.

మద్రాసు కార్పొరేషన్ భవనంలో అగ్నిప్రమాదం

మద్రాసు, సెప్టెంబరు 14— మద్రాసు కార్పొరేషన్ కార్యాలయంవున్న రిప్పన్ బిల్డింగులో నిన్నఉదయంఅగ్నిప్రమాదం సంభవించింది.

అగ్నిమాపకదళంవారు వెంటనే వచ్చి మంటలను ఒక గంటలో అర్పివేశారు.

ఈ అగ్ని ప్రమాదం ఫలితంగా స్టోరులో విల్వచేసిన కొన్ని వస్తువులు దగ్ధమైనట్టు అధికారులు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు — ప్రాజెక్టు వింగ్

ఆఫీసు ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎస్. ఎస్. సి. డివిజన్ నెం. 1 నందిగామ.

షార్టు టైం చిట్ టెండరు నోటీసు నెం. 15/75-76 కు వాయిదా

30-8-75 మరియు 1-9-75 తేదీలలో ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ప్రకటించబడిన టెండరు నోటీసు నెం. 15/75—76 లోని తెలియపరచబడిన వసూల యొక్క అయిటములకు టెండర్లు కోరబడిన తేదీలు దిగువ విధంగా వాయిదా వేయబడినవి.

1. టెండరు షెడ్యూళ్ల సప్లయి కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ : 20-9-75
2. టెండరు షెడ్యూళ్ళు సప్లయి తేదీ : 22-9-75 నుంచి 23-9-75 వరకు
3. సీలు వేసిన టెండరు తీసుకొనుటకు ఆఖరు తేదీ : 27-9-75

ఇతర నిబంధనలు మరియు షరతులలో మార్పు లేదు.

(సి. అచ్యుతరామయ్య)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి
ఎస్. ఎస్. సి. డివిజన్ నెం. 1. నందిగామ.

వివిధ రంగాలలో పెరవలి సమితి ప్రగతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, సెప్టెంబర్ 13— పశ్చిమ గోదావరిలో పెరవలి పంచాయతీ సమితి విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక, సహకార, మహిళాభ్యుదయ రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధించి, అధికార, అనధికారుల ప్రశంసలను పొందినది. ఇంత అభివృద్ధిని సాధించడానికి సమితి అధ్యక్షులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు, మండలాభివృద్ధి అధికారి శ్రీ వై. వ్యాసకుమార్, సమితి సిబ్బంది అవిరళమైన కృషే కారణం.

గోదావరి పశ్చిమ డెల్టా ముఖద్వారాన, పశ్చిమపాయకు పశ్చిమంగా 107.07 చదరపు మైళ్ళ వైశాల్యంగల సమితికి చెందిన 52 గ్రామాలలో 2,05,458 మంది జనాభా వున్నారు. ప్రతిగ్రామాన్ని తాలూకా కేంద్రంలో కలిపే పక్కా రహదారులు వున్నాయి. సమితిలోని గ్రామాలన్ని ఏకాకికా వున్న ఒక్క గుమ్మంపాడు మినహా విద్యుద్దీపాలతో కళకళలాడుతున్నాయి.

అత్యంత ఆధునిక వ్యవసాయ పద్ధతులను, అధిక దిగుబడి వంగడాలను సమితిలో చేపట్టారు. మొత్తం సాగు విస్తీర్ణం 68,557 ఎకరాలు. ఒక్క వరి పండించిన 32 వేల ఎకరాల విస్తీర్ణంలోనే నీటి ఎద్దడి తట్టుకోవడానికి 1,926 విల్టర్ పాయింట్లు, 361 మోటార్లు, 878 ఆయిల్ ఇంజన్లు పనిచేస్తున్నాయి. సమితిలో 97 ట్రాక్టర్లు వున్నాయి.

గుమ్మంపాడు గ్రామంతప్ప మిగిలినవన్నీ ఉత్తమ యాజమాన్య గ్రామంగా ఎన్నికై వ్యవసాయ శాఖ చేత రెండు వేల రూపాయల బహుమతిని పొంది రైతు బృందాలను, పాత్రికేయులను విశేషంగా ఆకర్షించినది.

జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శనలో గత మూడేళ్ళుగా దాదాపు బహుమతులన్నింటిని కైవసం చేసుకుంటున్న ఘనత ఈ సమితికి దక్కుతున్నది.

పారిశ్రామిక రంగంలో బహుశా రాష్ట్రంలో ఏ సమితి సాధించని ప్రగతిని ఈ సమితి సాధించినదనడంలో అతిశయోక్తిలేదు. ఈ ఘనత శ్రీ ముళ్ళపూడి హరి కుటుంబానికి చెందుతుంది.

పెరవలిలో అక్షారం ఇత్తడివ్యాపారం తరతరాలుగా జరుగుతున్నది. వేల్పూరు కొబ్బరిపీచు వస్తువులు ప్రసిద్ధమైనవి.

సమితి యాజమాన్యంలో 131 పాఠశాలలు, 13 ప్రాథమికోన్నత పాఠశాలలు వున్నాయి. 80.79 శాతం బాలురు, 80.5 శాతం బాలికలు ప్రాథమిక పాఠశాలకు హాజరవుతున్నారు.

సహకార రంగంలో 1974-75లో రు. 35,61,700లు, 1975-76లో నిర్దేశించిన లక్ష్యంకంటె రు. 32,41,507లు ఋణాలను ఇచ్చారు.

అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. సమితిలోని 52 గ్రామాలలో 53 మహిళా మండలులు చురుకుగా పనిచేస్తున్నాయి. ఆరు మహిళా మండలులకు చక్కని సొంత భవనాలు వున్నాయి.

సమితి అధ్వర్యాన కానూరు ప్రాథమిక లోగ్య కేంద్రం, దాని యాజమాన్యాన ఉండ్రాజవరం, ఖండవిల్లి, వేలివెన్ను, దువ్వగ్రామాలలో వైద్య శాలలు పనిచేస్తున్నాయి.

సమితిలోని పంచాయతీలు అన్నీ నూటికి నూరుపాళ్ళు పన్నులు వసూలు చేసి ప్రభుత్వం మన్ననలు పొందుతున్నాయి.

గ్రామాభివృద్ధి అధికారులకు సహాయపడేందుకు అయిదు వేల రూపాయలతో ఉపాధ్యాయుల సంక్షేమనిధి, మూడువేల రూపాయలతో సమితి నిధులను ప్రారంభించినది.

కట్నాలను తీసుకొనబోమని కొందరు యువకులు న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరా సమక్షంలో శపథం చేసినప్పటి ఫొటో

దేశంలో రోజుకు 110 మంది ఆత్మహత్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— ప్రపంచంలో రోజుకు వెయ్యిమంది ఆత్మహత్యచేసుకొంటారు. అందులో 110 మంది భారతీయులని కేంద్ర హోంశాఖ అధికారి ఒకరు వెల్లడించారు.

1971 లో దేశంలో 43 వేల 675 మంది ఆత్మహత్యలు చేసుకొన్నారని, 1972 లో 43 వేల 601 మంది ప్రాణాలు త్యజించారని నేరపరిశోధన సంస్థకు చెందిన డాక్టర్ కె.ఎన్. శుక్లా అన్నారు.

"ఆత్మహత్యలపై జాతీయ స్థాయిలో జరిగిన ఒక గోష్ఠిలో ఆయన ఒక పత్రం సమర్పిస్తూ 1968-72 ల మధ్య కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో ఆత్మహత్యల సంఖ్య దాదాపు పెరగలేదని, అయితే, మిగిలిన రాష్ట్రాలలో ఎక్కువైనాయని ఆయన అన్నారు.

జమ్మూ-కాశ్మీర్‌లో ఆత్మహత్యలు తక్కువ. అయితే, 1971 లో ఇద్దరు 1972 నాటికి 33 మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు.

కోస్తా ప్రాంతాలలో ఆత్మహత్యలు ఎక్కువని, ఆత్మార్పణం చేసుకొన్నవారిలో సూటికి 60 మంది పురుషులని డాక్టర్ శుక్లా అన్నారు.

భయంకరమైన వ్యాధులు, మతిభ్రమణ ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు. తరువాత కారణాలలో తల్లిదండ్రులతో, అత్తమామలతో, భార్యభర్తలతో తగాదాలు ముఖ్యమైనవి. విషం తీసుకొనడం, ఉరిపోసుకొనడం, నీళ్ళలో మునిగిపోవడం ఆత్మహత్యలకు మార్గాలు.

ఆత్మహత్యలు చేసుకొనేవారిలో నాల్గవ వంతు 18 సంవత్సరాల వయస్సులోపుగల బాలురు.

నగరాలలో బెంగుళూరుది అగ్రస్థానం. 1972 లో 366 మంది ఆత్మహత్య చేసుకొన్నారు.

గోదావరి జలాల పంపిణీ సమస్య

17 న బెంగుళూరులో ఆంధ్ర, కర్ణాటక ముఖ్యమంత్రుల చర్చలు

బెంగుళూరు, సెప్టెంబరు 14— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జెంగళరావు సాంకేతిక నిపుణులైన ఆఫీసర్ల బృందంతో 17 వ తేదీన ఇక్కడకు వస్తారు.

గోదావరి జలాల పంపిణీ సమస్యపై కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ అర్స్‌తోను, ఆఫీసర్లతోను ఆయన చర్చలు జరుపుతారు.

వ్యవసాయ శాఖ ఉద్యోగుల స్థితి

నేడు ప్రారంభమయ్యే రాష్ట్ర స్థాయి సమావేశంలో చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14— వ్యవసాయ ప్రధానమైన మన రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి భాగస్వాములైన ఉద్యోగుల సితిగతులను ఇంకా మెరుగుపర్చవలసి వుంది.

రాష్ట్ర వ్యవసాయ సహాయాధికారుల సంఘం ద్వితీయసమావేశం సందర్భంగా అధ్యక్షుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ అప్పారావు నిన్న విలేకరులతో మాట్లాడుతూ 20 నుంచి 24 సంవత్సరాల అనుభవం కూడా ప్రమోషన్లు వస్తాయన్న నమ్మకంలేకుండా పోయిందన్నారు.

తమ సంఘం ద్వితీయ సమావేశంలో తమ సమస్యలతోబాటు రాష్ట్రంలో అధికోత్పత్తి సాధనకు ఏర్పడివలసిన వాతావరణం రాబోయే పంట కార్యక్రమం సఫలం చేయడానికి గెకొన్న తగువర్యల గురించి కూడా చర్చ జరుగుతుందని వారు పేర్కొన్నారు.

కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలోని మొత్తం 19 జిల్లాలకు యూత్ సర్వీసు ఆఫీసర్లను నియమించినట్టు బెంగుళూరు వార్త.

కేంద్ర ప్రభుత్వపు కంపెనీల వ్యాపారం 40 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— కేంద్రప్రభుత్వ రంగంలోని సుమారు 171 కంపెనీలు 1974-75లో మొత్తం వ్యాపారం అంతకు ముందు సంవత్సరం కంటే 40 శాతం పైగా పెరిగింది.

ప్రభుత్వ రంగ సంస్థల బ్యూరో ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని విలేకరుల సమావేశంలో వెల్లడిస్తూ, 1974-75లో ఈ కంపెనీల మొత్తం వ్యాపారం ఏడు వేల కోట్లకు చేరుకున్నదనీ 1973-74లో ఈ కంపెనీల వ్యాపారం 6,777 కోట్ల రూపాయలని చెప్పారు.

1974-75లో కేంద్ర ప్రభుత్వ రంగంలోని కంపెనీల లాభం పన్ను విధింపుకు పూర్వం 250 కోట్ల రూపాయలు వుండవచ్చునని, 1973-74 లో లాభం 149 కోట్లు అని ఆయన చెప్పారు.

పన్నుల చెల్లింపు అనంతరం 1974-75 లో కేంద్రప్రభుత్వరంగంలోని కంపెనీల నికరలాభం 150 కోట్ల రూపాయలు వుండగలదని ఆయన చెప్పారు.

1974-75 లో 171 సంస్థలలో 150 కేంద్రప్రభుత్వరంగ సంస్థలు కాగా, మిగిలినవి అగ్రో-ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అని ఆయన చెప్పారు.

మద్రాసు ఆంధ్రులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి హితవు

మద్రాసు, సెప్టెంబరు 14— భాషా ఏభేదాల ప్రమేయం లేకుండా తమిళనాడు ప్రజలకు సేవచేయవలసిందిగా మద్రాసు నగరంలో నివసించే ఆంధ్రులకు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హితవు చెప్పారు.

అల్పసంఖ్యాక భాషావర్గాల ప్రజలకు వారు నివసిస్తున్న ప్రాంతంలో వాంఛనీయ సైవారమనే భావన కలిగేలా చూడాలని ఆయన అన్నారు.

ఇక్కడి ఆంధ్ర వ్యాపారస్తులు ఏర్పాటుచేసిన ధార్మిక ట్రస్టు ప్రారంభోత్సవంలో ఆయన పై విధంగాఅన్నారు.

అణు పరిశోధన పరికరాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి

భాభా అణు పరిశోధనా సంస్థ పెక్కు నిర్మించిందట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— అణుశాస్త్ర పరిశోధనలకు సంబంధించినంతవరకు పరికరాల ఉత్పత్తిలో ఇండియా స్వయంసమృద్ధిని సాధించిందని అధికార పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

అణుశక్తి కార్యక్రమాలకు అవసరమైన వివిధ పరికరాలను భాభా అణు పరిశోధనా సంస్థ నిర్మించింది. వీటిని హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వ్యాపార స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నది.

శ్రీ రఘురామయ్యతో స్వీడిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— పేడమ్ సెలెలియా నెటిల్ బ్రాండ్ నాయకత్వాన ఇండియాకు వచ్చిన పదకొండుమంది సభ్యుల స్వీడిష్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాలు, పనులు, గృహ నిర్మాణ శాఖలమంత్రి శ్రీరఘురామయ్యనుఇటీవల ఇక్కడ కలుసుకున్నారు.

ఇండియా, స్వీడన్‌లలో పార్లమెంట్లు పనిచేస్తున్న పద్ధతులను గురించి పరస్పరాభిప్రాయాలను వారు తెలుసుకున్నారు.

ఆ తర్వాత ఆ ప్రతినిధివర్గానికి రాజ్యసభ భవనాలు, లోక్‌సభ భవనాలు, కొత్తగా నిర్మించిన పెక్కు అంతస్థులున్న కార్యాలయాల భవనాల్ని ఆయన చూసించారు.

మైకా కార్మికుల కనీస వేతనం

రోజుకు 5-80 వంతున హెచ్చింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 — అన్ని రాష్ట్రాలలోని మైకా కార్మికుల వేతనాలు ఒకేవిధంగా పుంచేందుకు వీలుగా వారి కనీస వేతనాలను సవరించడానికి ప్రభుత్వం నిశ్చయించినట్టు ప్రభుత్వ పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

పెంచిన వేతనాలు పనినిబట్టి రోజుకు 5-80 రూపాయలనుంచి 8-70 రూపాయల వరకు వుంటుంది. ఈ మేరకు కార్మిక మంత్రిత్వశాఖ నేడు నోటిఫికేషన్ జారీ చేసింది.

కేంద్ర ప్రభుత్వం దత్తం చేసిన అధికారాలక్రింద రాష్ట్రాలు మైకాగనులలో పనిచేసే కార్మికుల కనీస వేతనాలను సవరించారు.

కొత్తవేతనాల ప్రకారం నైపుణ్యంలో అవసరం లేకుండా పనిచేసే కార్మికునికి రోజుకు కనీసం 5-70, ఒక మోతరు నైపుణ్యం అవసరమైన వారికి 7-25 నిపుణులైన కార్మికులకు, గుమాస్తాలకు రోజుకు కనీసం 8-70, రూపాయలు ఇవ్వాలి.

దేశంలో కేవలం మైకాగనుల కార్మికులే 12 వేలమంది వున్నారు. బీహార్, రాజస్థాన్, తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లలో ఎక్కువమంది వున్నారు.

బెంగుళూరు ఐ.టి.ఐ.చే మినీ టెలిఫోన్ ఎక్స్ఛేంజి తయారీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— వాణిజ్య సంస్థలు, కార్యాలయాలలో పని సామర్థ్యాన్ని పెంపొందించడంకోసం బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ చిన్న టెలిఫోన్ ఎక్స్ఛేంజీని రూపొందించింది.

ఈ కొత్త పరికరాన్ని పెద్దఎత్తున ఉత్పత్తిచేయడం ఈ ఏడాది నుంచి కేరళలోని పాల్ఘాట్‌లోగల ఐ.టి.ఐ. స్విచ్చింగ్ ఫ్యాక్టరీలో మొదలవుతుంది.

ఉత్పత్తి అనుకున్న ప్రకారం జరిగేలా చూసేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారు. ఈ యూనిట్‌లో గత ఏడాది చివరలో ఉత్పత్తి ప్రారంభమైంది.

వచ్చే అక్టోబరు రెండవ వారంలో సింహళ ప్రధాని సిరిమావో బండారునాయకే థాయిలెండ్‌లో పర్యటనకు అంగీకరించినట్టు కొలంబో వార్త.

ఆకాశవాణి

మంగళవారం, సెప్టెంబరు 16

విజయవాడ

ఉ॥ 8-20 అంబటిపూడి శ్రీరామమూర్తి: వయోలిన్, మ॥1-30 సంస్కృత బదరద్దేన్స్‌తాబ్జీ రూపకం రచన: పేరి కామేశ్వరరావు శరణ్ చిత్రించిన శ్రీ హృదయం లత ప్రసంగం, సా॥ 6-30 కాకినాడ చిత్రకల్పనా కల్పరల్‌క్లబ్ సమర్పించు కదంబ-కార్యక్రమం. 7-45చిత్ర తరంగిణి. 8-00 నాటిక. 8-30 "పొన్నాపొగడా" 9-15 స్పాట్ లైట్. 9-30 జాతీయప్రసంగం. 9-45 లలితసంగీతం. 10-00 "ద్రౌపదీ స్వయంవరం", కె. వి. శేషుకుమారి కథాకాలక్షేపం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6-40 సూక్తిముక్తావళి: కె॥ బుటుంబశాస్త్రి. 7-30 చిత్రసీమ. మ॥ 11-45 వృత్తులలో వర్గీకరణం సంభాషణ. రచన: కుసుమా కె. మూర్తి. సా॥ 5-30 మదురై మీనాక్షీసుందరన్: గాత్రం, 7-15 రాష్ట్రంలో కేంద్రప్రభుత్వ గిడ్డంగులు: పి. నాగేశ్వరరావులో పరిచయం. 8-00 "పావనగంగ" నాటిక రచన: చెదువు ఆంజనేయశాస్త్రి. 8-30 మీరు కోరిన పాటలు- 9-45 సినిమాట్యూన్లు.

హైదరాబాద్—బి

సా॥ 8-05 స్వామిరామతీర్థ: డి. ఎస్. భనోట్ ప్రవచనం (హిందీ). 8-35 సుగంసంగీత్: బేగంఅఖ్తర్, అల్వాన బెనర్జీ, శాంతాసన్సేనా.

యువవాణి: ఉ॥ 7-50 భూమి-ఉపరితలం: ఎం. వి. ఎస్. శివసుబ్రహ్మణ్యం ప్రసంగం. సా॥ 6-30 సంజయ్ సన్సేనా: తబ్లా. 7-05 రంగులతెర: అభినవకళా సాహితి సమర్పణ.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 మునిరి సుబ్రహ్మణ్య అయ్యర్: గాత్రం, ఎమ్. ఎస్, సుబ్బులక్ష్మి: గాత్రం. మ॥12-05 మధుపంజరి. 12-40 "ఎర" కథానిక రచన: ఎస్. శ్యామలారాణి, నా॥ 7-45 స్వరమాలిక. 8-30 సి.ఆర్. ప్రసాద్ ఆంగ్లప్రసంగం

కడప

ఉ॥ 7-30 చిత్రాంజలి. 7-45 బి.ఎస్ రాజాఅయ్యంగార్: గాత్రం, మ॥ 12-05 బి. ఎస్. నారాయణన్: వయోలిన్, 1-10 చిత్రజగత్తు.

మద్రాస్ — ఎ

ఉ॥ 8-20 త్రివేంద్రం ఆర్. ఎస్ సుజీ: గాత్రం, ఎం. మురుగేశన్: వయోలిన్, పి. శ్రీనివాసన్: మృదంగం, మ॥ 2-30 రాజలక్ష్మి శ్రీనివాసన్: గాత్రం సా॥ 5-10 జి. గౌరీరత్నం: గాత్రం 8-00 రాగం తానం పల్లవి: పి. కృష్ణన్. 9-30 సాహిత్య సంచికా కార్యక్రమం.

రామాయణం సంగీత నృత్య నాటిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14— వాల్మీకి రామాయణం ఆధారంగాసంస్కృతంలో రామాయణ సంగీత నృత్య నాటికను జవహరు బాలభవన్‌లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో గతవారం బాలికలు ఎంతో ఆహ్లాదకరంగా ప్రదర్శించారు.

శాటకి వధ, శివ ధనుస్సు విరవడం, అహల్యా శాప విమోచనం ఇత్యాది సన్నివేశాలలో బాలికలు చక్కని నటనా కౌశల్యం ప్రదర్శించారు.

ఇందులో కుమారి పుష్పాకంపి, కుమారి గాయత్రి, కుమారి రాజ్యలక్ష్మి మీనన్ ప్రభృతులు 30 మంది పాల్గొన్నారు. నేపథ్యగానం కుమారి సరోజిని దేవి, శ్రీమతి ఎం. గిరిజ అందించారు.

బాలభవన్ డైరెక్టరు కుమారి శారదా దేవి నేతృత్వంలో రూపొందిన ఈ కార్యక్రమానికి శ్రీమతి దేరోరా దర్శకత్వం వహించారు. కథక నృత్యకల్పనకు శ్రీ దయాశేఖరన్, భరతనాట్యకల్పనకు శ్రీ రాసులింగం తోడ్పడ్డారు.

వడ్డీ వ్యాపారస్తుల నుంచి గ్రామీణులకు రక్షణ

ప్రధాని ఆర్థిక కార్యక్రమం దృష్ట్యా పెక్కు రాష్ట్రాలచే చురుకుగా చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— అన్యాయంగా విపరీతమైన వడ్డీలతో వ్యాపారం చేసేవారి బారినుంచి గ్రామీణులను విముక్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు గైకొన్నాయి.

ప్రధానమంత్రిప్రకటించిన20సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్నిఅమలుపరచేదృష్ట్యా ఈ చర్యలు గైకొన్నారు.

యు.ఎన్.ఐ. జరిపిన సర్వేవల్ల పెక్కు రాష్ట్రాలు ఇదివరకే చర్యలు గైకొనడమో లేక గ్రామీణ ఋణాంపై మారటోరియం విధింపునకు చర్యలు గైకొనడమో జరిగింది.

ఇంతవరకు అస్సాం, హరియానా, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు బిల్లులను ఆమోదించడమో లేక మారటోరియంగాని విధించాయి.

ఏదో ఒకవిధాది మారటోరియం విధించడంవల్ల శాశ్వతంగా పెనులబాటు లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావించడం లేదు. దళవారిగా కేంద్ర వ్యవసాయ మంత్రి మార్గదర్శిక సూత్రాల మేరకు ఋణ విముక్తి కల్పించడానికి రాష్ట్రాలు చర్యలు గైకొంటాయి.

ఈలోగా గ్రామీణ ప్రజల అవసరాలు తీర్చడానికి సహకార సంఘాలను పునర్నిర్మించడానికి ప్రాధాన్య మిస్తూ ఆర్థిక సహాయక సంస్థలను పటిష్టంచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పౌరబాధ్యతల గుర్తింపుకు చర్యలు

పోలీసు అధికారులకు ఐ.జి. ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14— అత్యయిక పరిస్థితి ప్రకటన వల్ల ఏర్పడిన క్రమశిక్షణ వాతావరణాన్ని పౌరబాధ్యతలు ప్రజలు గుర్తించేటట్టు చేయడానికి ఉపయోగించుకోవలసిందిని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు.

బస్సు, రైల్వే, సినిమా హాలులవద్ద టిక్కెట్లు అమ్మేటోట క్యూ పద్ధతి అమలు జరపాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. సినిమాహాలులవద్దనే కాకుండా దుకాణాల వద్ద కూడా ఈ క్యూ పద్ధతి అమలు జరపాలని కూడా ఆయన చెప్పారు.

వ్యాపార కేంద్రాల వద్ద ముష్టిఎత్తడం అరికట్టాలని ఆయన చెప్పారు. రోడ్ స్పీకర్

జిల్లాలో ఉపాధ్యాయ దినోత్సవాలు

(కం... ("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం. సెప్టెంబరు 14—ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురం బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. వి. రామయ్య అధ్యక్షతన ఇటీవల సభ జరిగినది.

శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి. సెప్టెంబర్ 14—చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో సమితి ప్రెసిడెంటు శ్రీ భీమా రామిరెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో బి. డి. ఓ. శ్రీ పి. ఆర్. మల్లేశ్వరరావు. ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగస్వామి, స్కూళ్ళ ఇన్స్పెక్టర్లు శ్రీ హనుమంతరావు. శ్రీ వరదా మునిరెడ్డి ప్రభృతులు మాట్లాడారు. శ్రీ పద్మనాభం వందన సమర్పణ చేశారు.

పది వేల నిధి

కొట్టంబేడు సమితి ఎగువ ప్రాథమిక టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన స్కూళ్ళ డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీ కె. లాజరస్ అధ్యక్షతన జరిగిన సభలో బి. డి. ఓ. శ్రీ బి. లక్ష్మణరెడ్డి క్రీడల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. సమితి ప్రెసిడెంటు శ్రీ డి. బి. తిరిపెడ్డి ఉపాధ్యాయులు కీ. రిశేషులు శ్రీ పి. కన్నయ్య, పిల్లి కుటుంబ సహాయార్థం పది వేల రూపాయల నిధిని ప్రభుత్వ కుటుంబ సంక్షేమ పథకం కింద ఆయన భార్యకు అందచేశారు. సమితి ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ సి. వి. రమణయ్య కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటగిరి

వెంకటగిరి. సెప్టెంబరు 14—నెల్లూరు జిల్లా వెంకటగిరి విశ్వోదయ కళాశాలలో గణనపత్యులు శ్రీ టి. వి. సుబ్బయ్య అధ్యక్షతన సభ జరిగినది. ప్రిన్సిపాల్ శ్రీ వై. వి. చలపతిరావు స్వాగతం పలికారు. శ్రీ పి. ఎం. కరియాకోష వందన సమర్పణం చేశారు.

గుత్తి

అనంతపురం. సెప్టెంబరు 14—జిల్లా కలెక్టర్ శ్రీ కె. చక్రవర్తి అధ్యక్షతన గుత్తిలో సమితి అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి అధ్యర్యాన ఉపాధ్యాయ దినోత్సవం పెద్దఎత్తున జరిగినది. అనంతపురం జిల్లా పరిషత్ చెయిర్మన్ శ్రీ వై. పుల్లారెడ్డి, శ్రీ సత్యసాయి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దక్షిణామూర్తి. జిల్లా విద్యాశాఖాధికారి కుమారి ఎస్. లక్ష్మీదేవి, ఇన్స్పెక్టర్ శ్రీ అవధాని రమేశ్. పరిషత్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం. వెంకటసుబ్బయ్య ప్రభృతులు ఉపన్యసించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ టీచర్లు శ్రీ తిప్పయ్య, శ్రీమతి రోజమ్మ గార్లను సన్మానించారు.

కలెక్టర్ భార్య శ్రీమతి సుధ వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

సమితి ప్రచార శాఖాధికారి శ్రీ డి. ఎస్. కృష్ణమూర్తి వందన సమర్పణం చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

హుజూరాబాద్

హుజూరాబాద్, సెప్టెంబరు 14—కరీంనగరం జిల్లా హుజూరాబాద్ సమితి లయన్స్ క్లబ్బు సంయుక్త అధ్వర్యాన ఉత్తమ ఉపాధ్యాయులు 12 మందిని స్థానిక జూనియర్ కాలేజీలో జరిగిన సభలో సత్కరించారు. సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ తేరిశ్రీ శాయిరెడ్డి అధ్యక్షత వహించారు. మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ జి. సాగరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బి.డి.ఓ. శ్రీ డి. పాండురంగరాజు, తదితర ప్రముఖులు పెక్కుమంది మాట్లాడారు.

నెల్లూరులో 25 మంది అధ్యాపకులకు సన్మానం

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు. సెప్టెంబరు 13— నెల్లూరులో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో శ్రీ కస్తూరిదేవి గర్ల్స్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన సభలో జిల్లాలో జిల్లా కలెక్టర్ శ్రీ యు. కె.రాయ్ 25 మంది అధ్యాపకులను సన్మానించారు. వీరిలో ముగ్గురు రిటైర్ అయినవారు.

సభకు అధ్యక్షతవహించిన జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి ప్రతిభావంతులకు ఆకర్షించడానికి వీలుగా తర్యలు గైకొనాలని అన్నారు.

గుంటూరులో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు. సెప్టెంబరు 13— గూడూరులో జిల్లాపరిషత్తు అధ్యాపకుల సంఘం అధ్వర్యాన ఉపాధ్యాయ దినోత్సవాలు జరిగాయి. సభకు శ్రీమతి పి. ఇందిరాంబ అధ్యక్షత వహించారు.

శ్రీమతి ఎస్.ఎస్.ఎన్.సి. సీతాదేవి ప్రార్థన చేశారు. అధ్యాపకుల బాధ్యతల గురించి శ్రీయుతులు కె. ఎన్. నరసింహారావు, డి. వి. శేషయ్య, శ్రీమతి ఎస్. లలితమ్మ, శ్రీమతి జె. స్వరాజ్యలక్ష్మి ప్రసంగించారు.

మధిరలో

మధిర. సెప్టెంబరు 13—ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో సమితి కార్యాలయంలో సభ జరిగింది. బి. డి. ఓ. శ్రీమతి పవడుస్వీసాబేగం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ఖమ్మం శాఖ అధ్యక్షుడు శ్రీ డి. సత్యనారాయణరావు సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి ప్రసంగించారు.

శ్రీయుతులు ఎం. శ్రీహరి, ఎం. మల్లయ్య, ఎన్. నరసింహస్వామి, ఎన్. రాధాకృష్ణమూర్తి, శ్రీమతి వరలక్ష్మీదేవి ప్రభృతులు ప్రసంగించారు. హెడ్‌మాస్టర్ శ్రీ మూర్తినారాయణ వందన సమర్పణ చేశారు.

కోవూరు

కోవూరు. సెప్టెంబరు 13— నెల్లూరు జిల్లా కోవూరులో ఉపాధ్యాయ దినోత్సవాలు సర్పంచ్ శ్రీ జి. కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగాయి. సమావేశంలో శ్రీ బిరియదాస్, శ్రీ పి. అర్జునయ్య ప్రభృతులు ప్రసంగించారు.

సభా ప్రారంభంలో టీచర్సు అపోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. సీతాపతిరావు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు బి. ఎస్. రామారావు, కె. వి. రామయ్య, ఆర్. మాలకొండయ్య ప్రభృతులు ప్రసంగించారు.

మహబూబ్‌నగర్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం

మహబూబ్‌నగరు. సెప్టెంబరు 14—మహబూబ్‌నగరు గవర్నమెంటు గర్ల్స్ జూనియరు కాలేజీలో మొన్న ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. సభలో డి. ఇ.ఓ. శ్రీ బి. వసంతకుమార్. గవర్నమెంటు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ ఎ. గోపాలన్ ప్రభృతులు ప్రసంగించారు.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి టి. ఎస్. దేవికారాణి స్వాగతం చెప్పారు. గెజిటెడ్ ఇన్స్పెక్టరు శ్రీమతి బి. కామేశ్వరీదేవి వందన సమర్పణ చేశారు.

రాపూరు

నెల్లూరు జిల్లా రాపూరులో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి. బి. డి. ఓ. శ్రీ ఎన్. నరసింహారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. జిల్లాలో ఉత్తమ అధ్యాపకులు నారాపూరుకు చెందిన శ్రీ ఎస్. భానామియామి, పైదాపురానికి చెందిన శ్రీ ఎ. వేణుగోపాల్‌ను ఎన్నిక చేసవందుకు శ్రీ నరసింహారెడ్డి జిల్లా ఉపాధ్యాయ ఉత్సవాల కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సభలో డాక్టరు శ్రీ ఎ. వి. ఎస్. ఆర్. నాయక్, శ్రీ కె. వి. రమణయ్య శ్రీ ఎస్. పాపయ్య ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ ఎం. జనార్దనరావు వందన సమర్పణ చేశారు.

పార్వతిపురం

పార్వతిపురం, సెప్టెంబరు 14—పార్వతిపురంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎం. నరసింహమూర్తి పలాకాక్షి అవిష్కరించారు. ఉపాధ్యాయుల ఆర్థిక స్థితిని పెంచవలసిన అవశ్యకత గురించి జూనియర్ లెక్చరర్ శ్రీ ఆర్. సీతారామస్వామి నొక్కిచెప్పారు.

తాడేపల్లిగూడెంలో ఉపాధ్యాయ దినోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం సెప్టెంబరు 14—తాడేపల్లిగూడెంలో ఇటీవల నల్లజెర్ల పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ కంతంనేని శ్రీనివాసరావు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం జరిగినది.

ఈ ఉత్సవాలకు శాసనసభ్యుడు శ్రీ ఈలి ఆంజనేయులు ప్రారంభిస్తూ జిల్లా పరిషత్తు అధ్యక్షుని అధికారాలను హరిజన నాయకుడు శ్రీ తాడేపల్లి మునలయ్యకు అప్పగించడంద్వారా ఈ జిల్లా పరిషత్తు చరిత్రను సృష్టించిందని ప్రశంసించారు.

నల్లజెర్ల సమితిలో పదవీ విరమణ చేసిన 12 మంది అధ్యాపకులను సమితి అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరావు ఈ సందర్భంలో సన్మానించారు. ఉపాధ్యాయులకు ఆయన శాలువాలు, "భగవద్గీతలు" "బైబిల్" కాపీలు అందజేశారు.

ఈ సభలో శ్రీయుతులు మెల్ల నాగేశ్వరరావు, జి. ఎస్. రామరాజు (బి. డి. ఓ.) హరినాథ్ విక్టర్‌బాబు, రామారావు ప్రభృతులు ప్రసంగించారు.

లయన్స్ క్లబ్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో స్థానిక లయన్స్ క్లబ్‌వారు ఎస్. టి. ఎస్. హెచ్. హైస్కూల్ రిటైర్డ్ హెడ్‌మాస్టర్ శ్రీ ఇ. రంగాచార్యులును సన్మానించారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ వి. జగన్నాథరాజు ప్రభృతులు ప్రసంగించారు.

ఆంధ్రకేసరి యువజన సంఘం

ఆంధ్రకేసరి యువజన కేంద్రం అధ్యక్షుడుగా శ్రీ చలంచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పిళ్ళా అప్పిరాజు ఎన్నికయారు.

ద్రావలి

కావలి. సెప్టెంబరు 14— ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంలో కావలి పంచాయతి సమితి కార్యాలయంలో బి. డి. ఓ. శ్రీ జి. రామపిచ్చిరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది.

ఈ సభలో శ్రీయుతులు జి. రామకృష్ణమూర్తి, వై. వి. వెంకట రత్నం, సి. శంకరరెడ్డి, సి.హెచ్. వెంకటేశ్వరరావు, పి. మస్తాన్‌రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. రిటైర్డు ఉపాధ్యాయులకు కావలి ఉపాధ్యాయ సంఘం వారు సన్మానం చేశారు.

బిట్రగుంటలో బి. డి. ఓ. శ్రీ రామపిచ్చిరెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది.

వింజమూరు

వింజమూరు, సెప్టెంబరు 14—నెల్లూరు జిల్లా వింజమూరు బ్లాక్‌లో ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. సభలో శ్రీయుతులు ఆర్. గణపతి శాస్త్రి, అబ్దుల్ ఖాదర్ ప్రభృతులు ప్రసంగించారు.

కందుకూరు

కందుకూరు, సెప్టెంబరు14—స్థానిక ప్రభుత్వ కళాశాలలో డాక్టరు డి. దనగిరిని అధ్యాపక బృందం తరపున ప్రిన్సిపాల్ శ్రీ బి. సుబ్రహ్మణ్యం సన్మానించారు.

అన్నవరం

తుని, సెప్టెంబరు 14— తూర్పు గోదావరి జిల్లా అన్నవరం సమితి అధ్వర్యాన శ్రీ రాజా బుల్లిబాబు అధ్యక్షతన సమితిలో రిటైరైన ఏడుగురు టీచర్లను సన్మానించారు. శ్రీ రాజా వరహాలబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తుని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. చెన్నారెడ్డి సభను ప్రారంభించారు. పెక్కుమంది ప్రముఖులు మాట్లాడారు.

వరంగల్లు

వరంగల్లు, సెప్టెంబరు 14— రిటైర్డ్ డి.ఇ.ఓ. శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన వరంగల్లు జిల్లా పరిషత్తు మీటింగ్ హాల్‌లో జరిగిన సభలో పరిషత్తు చెయిర్మన్ శ్రీ జనార్దనరెడ్డి పదవీ విరమణ చేసిన కొందరు ఉపాధ్యాయులను సన్మానించారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డి, సర్వశ్రీ ముత్తారెడ్డి, పార్థసారథి యాదగిరిరావు ప్రభృతులు సభలో ప్రసంగించారు. శ్రీ వృత్యుంజయశర్మ వందన సమర్పణం చేశారు.

ఈసందర్భంగా జరిగిన విద్యాగోష్ఠిలో హనుమకొండ సమితి అధ్యక్షులు శ్రీ ముచ్చర్ల సత్యనారాయణ, సర్వశ్రీ టి.వి. సుబ్బారావు, ముత్తారెడ్డి, నరసింహులు, శ్రీమతి జయ పాల్గొన్నారు.

భీమవరం

భీమవరం, సెప్టెంబరు 14—ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా ఓరియంటల్ మహిళా కళాశాల వారి ఆధ్వర్యాన రోటరీ క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ తలవతి వెంకటరత్నం అధ్యక్షతన మాజీ అధ్యాపకులు శ్రీ ఎస్. టి. ఎ. ఎల్. నరసింహారావుగారిని సన్మానించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్ క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ పి. కనకరాజు, అడు బ్లాక్ బోర్డులను కాలేజికి బహూకరించారు. శ్రీ డి. విశ్వనాథశాస్త్రి, శ్రీ వెంకటనారాయణ, శ్రీమతి ఎం. లీలావతమ్మ, భవాని అనంతలక్ష్మి మాట్లాడారు.

తణుకు

తణుకు, సెప్టెంబరు 14— స్థానిక చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ గవర్నమెంటు ఆర్ట్సు కాలేజిలో ప్రిన్సిపాల్ శ్రీ సి.వి. గుర్రాజు అధ్యక్షతన జరిగినది. ఎస్. బి.ఎన్. శ్రీల ఓరియంటల్ కాలేజి ప్రిన్సిపాల్ కుమారి ఎన్. ప్రభావతి అధ్యక్షతన సభ జరిగినది.

తణుకు ప్రాథమికోన్నత పాఠశాలలో పెరవలి సమితి ప్రెసిడెంటు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు అధ్యక్షతన సభ జరిగినది.

కొయ్యలగూడెం

కొయ్యలగూడెం, సెప్టెంబరు 14— సమితి అప్పర్ ప్రయిమరీ స్కూల్‌లో పంచాయతీ సర్పంచ్ శ్రీ మేకల గోపాలరావు అధ్యక్షతన సభ జరిగినది. సభలో శ్రీరామమూర్తి, శ్రీ గంధ్రాపు సత్యనారాయణలు ఉపన్యసించారు.

గవరవరం అప్పర్ ప్రయిమరీ స్కూల్‌లో శ్రీ తానింకి వెంకటరత్నం అధ్యక్షతన సభ జరిగినది. శ్రీ కె. కృపాదానం మాటాడి, బాలబాలికలకు మిఠాయిలను పంచారు.

యాదవ్‌లు, కొత్త అచ్యుతరామయ్య మెమోరియల్ ఎలిమెంటరీ స్కూల్‌లో శ్రీ పి. రాఘవాచారి అధ్యక్షతన సభ జరిగినది. సభలో శ్రీ వి. సూర్యనారాయణ, శ్రీ కె. ఆనందరావు ఉపన్యసించారు.

నిడదవోలు

నిడదవోలు. సెప్టెంబర్ 14—స్థానిక ప్రభుత్వ కాలేజిలో ప్రిన్సిపాల్ శ్రీ వి. లక్ష్మీనారాయణ అధ్యక్షతన సభజరిగినది. సర్వశ్రీ వి. ఎస్. ప్రకాశరావు, ఎస్.సి. లక్ష్మణాచార్య, పి. రాజేశ్వరరావు, డాక్టరు ఎ. శ్రీరామరెడ్డి ప్రసంగించారు. శ్రీ సి.హెచ్. నరసింహమూర్తి వందన సమర్పణతో సభ ముగిసినది.

అమృతలూరు

తెనాలి. సెప్టెంబరు 14— అమృతలూరు సమితికి చెందిన ఇంటూరులో పంచాయతీ సర్పంచి శ్రీ ఎం. శోభనాద్రి రెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కవి సమ్మేళనానికి శాసనసభ్యులు యడ్లపాటి వెంకటరావు అధ్యక్షత వహించారు. శ్రీ అత్తోట రత్నకవి, శ్రీ నూతక్కి అబ్రహాం మరి అనేకమంది కవులు స్వీయ కవితలను వినిపించారు.

హైదరాబాద్ విద్యానగర్‌లో మహిళల పోస్టాఫీసు భవనానికి రాష్ట్రపతి సతీమణి బేగం అహమ్మద్ శంకుస్థాపన జరిపినప్పటి చిత్రం

పదిశాతం ధాన్యం ఎలుకలు, ఇతర క్రిమికీటకాదులపాలు

బాపట్లలో కేంద్ర ఉన్నతాధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, సెప్టెంబరు 14—పండించిన ఆహార ధాన్యాలను సక్రమంగా నిల్వ చేసికోలేకపోతున్నందున నూటికి పది వంతులు ఎలుకలు, క్రిమికీటకాదులవల్ల నష్టపోతున్నాయని కేంద్ర ఆహార శాఖ డిప్యూటీ కమిషనరు డాక్టరు కె. కృష్ణమూర్తి ఇటీవల ఇక్కడ వెల్లడించారు.

ఇండియన్ గ్రెయిన్ స్టోరేజి ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ డాక్టరు కృష్ణమూర్తి వండించిన పంటలో 70 శాతం రైతులవద్దనే అధిక కాలం నిల్వవుంటున్నదని. అందుచేత ఎలుకలు, క్రిమికీటకాదుల బారినుంచి నష్టపడకుండా శాస్త్రీయ పద్ధతులలో కాపాడుకోవలెనని రైతులను ఆయన కోరారు.

ఎలుకలు మొదలయినవి విడిచిపుచ్చిన మలమూత్రాదులవల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని, దానిని నివారించి ఆహార ధాన్యాలను రక్షించుకోవడానికి ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం 116 లక్షల రూపాయలను రాష్ట్రాలకు ఇచ్చింది. అందులో ఆంధ్రప్రదేశ్‌కు ఎనిమిది లక్షలు మంజూరు అయాయని. ఈ ప్రణాళికాంతానికి పది కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి కేంద్రం సిద్ధంగా వున్నదని ఆయన తెలియచేశారు.

సభలో సర్వశ్రీ టి.అయసన్న, జె. సీలకంఠం, చలపతిరావు, కె. ఎస్. నరసింహన్. సి. పట్టాభిరామం ప్రభృతులు ప్రసంగించారు.

వ్యవసాయ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు ఆర్. ఎల్. నరసింహం ప్రాజెక్టు తరపున 31 గాడెంను పొన్నూరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ సన్నపనేని సుబ్బారావుకు అందచేసి ప్రసంగిస్తూ ఆహార ధాన్యాలను అధికంగా పండించడం ఎంత ముఖ్యమో సక్రమ పద్ధతులలో నిల్వ చేసికోవడం కూడా అంతే ముఖ్యమని చెప్పారు.

బాపట్ల సమితి

బాపట్ల, సెప్టెంబరు 14—స్థానిక పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం వారు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ద్విదళ సూత్ర పథకాన్ని బలపరుస్తూ, దాని అమలుకు ప్రతి పంచాయతీలోను సర్పంచ్ అధ్యక్షులుగా అయిదుగురు సభ్యులతో కమిటీలను ఏర్పాటుచేయ దానికి ఇటీవల తీర్మానించారు.

గ్రామ కమిటీ సక్రమ నిర్వహణ పర్యవేక్షణకు సమితి ప్రెసిడెంటు అధ్యక్షులు, తాహశీల్దారు, ఏడుగురు అనధికార సభ్యులతో మరొక కమిటీని ఏర్పాటు చేయడానికి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు కార్యదర్శిగా తీర్మానించారు.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ తమ ప్రయాణ భత్యాలను బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. ఉమామహేశ్వరరావు తన ఒక రోజు జీతాన్ని బీహారు వరద బాధితుల నిధికి సమర్పించారు.

బాలభారతి

బాపట్ల, సెప్టెంబరు 14— జాతీయ ఉపాధ్యాయ బహుమతి గ్రహీత శ్రీ పద్దులూరి రామకృష్ణ ఇటీవల నెల్లూరిలో "బాలభారతి" గురుకులంలో జరిగిన సభకు శ్రీ అవుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కుమారి జి. విజయభాస్కరి మాట్లాడారు.

కుమారి అవుల హైమవతి "బాలభారతి" గ్రంథాలయాన్ని ప్రారంభించారు. శ్రీ దినకరరావు వైజ్ఞానిక పోటీలలో విజేతలకు బహుమతులను అందచేశారు. కుమారి ఎం. జయశ్రీ వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసినది.

జన్మదినోత్సవం

బాపట్ల, సెప్టెంబరు 14 — భారత స్వాతంత్ర్య సమరయోధుల సమితికార్యదర్శి శ్రీ వి. ఎల్. సుందరరావు 58 వ జన్మదినోత్సవం ఇటీవల ఆచార్య ఎన్. జి.రంగా అధ్యక్షతన ఇక్కడ జరిగినది. ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ కె.పి. ఎస్. రాజు స్వాగతం పలికారు.

"కళాప్రపూర్ణ" శ్రీ తుమ్మల సీతారామమూర్తి, దక్షిణ భారత స్వాతంత్ర్య సమరయోధుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. సోమయాజులు, శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మ, డాక్టరు కన్నన్, సర్వశ్రీ అన్నె సీతారామయ్య, డాక్టరు స్థానం పార్థసారథి, వసుపులేటి కోటేశ్వరరావు, వడ్లమూడి సీతారామరావు, పులిపాక సీతారామశర్మ, నల్లమోతు రాజగోపాలరావు, మద్దులూరి రామకృష్ణ, శ్రీ డి. శ్రీచున్నారాయణ ప్రభృతులు శ్రీ సుందరరావు నేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

పెక్కు సంస్థల తరపున, వ్యక్తులు ఆచార్య రంగా సుందరరావు దంపతులకు నూతన వస్త్రాలను బహూకరించి అభినందించారు. శ్రీ వి. ఎల్. సుందరరావు ఉచితరీతిన తమ కృతజ్ఞతలను తెలియచేశారు.

కోవూరులో ఆంధ్ర బ్యాంకి బ్రాంచి

కోవూరు. సెప్టెంబరు 14— నెల్లూరు జిల్లా కోవూరులో ఆంధ్ర బ్యాంకి బ్రాంచికి ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఆయన ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, నెల్లూరుజిల్లాలో మరి రెండుచోట్ల బ్రాంచీలు, వాకాడు—శాఖలు ప్రారంభించనున్నట్టు తెలియజేశారు.

సభకు సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర బ్యాంకి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ డి. ఎస్. శర్మ స్వాగతం చెప్పారు.

డివిజనల్ మేనేజర్, శ్రీ వి. కృష్ణమూర్తి బ్రాంచి మేనేజర్ శ్రీ కె. కృష్ణమూర్తిని డిపాజిటర్లకు పరిచయంచేసి, వందన సమర్పణ చేశారు.

మంత్రి శ్రీ భట్టం పర్యటన కార్యక్రమం

విజయవాడ, సెప్టెంబర్ 14— హరిజన, గిరిజన సంక్షేమ, సాంకేతిక విద్యా శాఖల మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఈ నెల 15 వ తేదీ మధ్యాహ్నం ఇక్కడకు వస్తారు. సాయంత్రం శ్రీ బయన వీరరాఘవరావు సన్మాన సభలో పాల్గొంటారు, రాత్రి మద్రాసు - హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో రాజధాని బయలుదేరి వెడతారు.



నెల్లూరు జిల్లాలోని దక్షిణ అమలూరులో రావర్ల వీరయ్యనాయుడు సమితి అప్పర్ ప్రయిమరీ స్కూలు భవనానికి ప్రారంభోత్సవం చేసిన తరువాత ప్రసంగిస్తున్న మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి. రెవిన్యూ మంత్రి శ్రీ పి. సరసారెడ్డినికూడా పొటోలో చూడవచ్చు

పల్లెలు - బస్తీలు

చింతలపూడి

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి కాంగ్రెసు ఆఫీసులో ఇటీవల జరిగిన సంతాప సభలో పుత్ర వియోగంచే దుఃఖభాజనులైన పి.సి.సి. ప్రెసిడెంటు శ్రీ వీరమోహనేని వెంకటనారాయణ కుటుంబానికి స్థానిక కాంగ్రెసువాదులు తమ ప్రగాఢమైన సంతాపాన్ని తెలిపారు. శ్రీ ముద్దులా అలీ, శ్రీ పద్మనాభం, "కళాప్రపూర్ణ" శ్రీ గిద్దా నరసింహమూర్తి తదితరులు ఉపన్యసించారు.

చిన్నాయగూడెం

పశ్చిమ గోదావరి జిల్లా చిన్నాయగూడెంలో డాక్టరు జి. రామమోహనరావు ఇటీవల నెలకొల్పిన "కళ్యాణి క్లినిక్ హోమ్"కు మొన్న నిడదవోలుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టరు వి. అప్పారావు ప్రారంభోత్సవం చేశారు. గ్రామ మున్సిఫ్ శ్రీ గడా సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగిన సభలో పంచాయతీ సర్పంచ్ శ్రీ గడా వివేకానంద, శ్రీయుతులు పరిమి గోపీచంద్, డాక్టరు వెంకటరావు, డాక్టరు వి. అప్పారావు, ఎస్. లక్ష్మీపతిరావు, బొల్లిన గంగరాజు, దుగిరాల గోపాలకృష్ణ, గోరి గోపాలరావు మాట్లాడారు.

చిలకలూరిపేట

నరసరావుపేట తాలూకా అర్బన్ కాంగ్రెసు మహాసభ ఇటీవల చిలకలూరిపేట శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో జరిగినది. శ్రీ మురికిపూడి సత్యనారాయణాచార్యులు అధ్యక్షత వహించారు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రవేశ పెట్టిన 20 అంశాల ఆర్థిక ప్రణాళికను బలపరుస్తూ తీర్మానించారు.

కడప

జిల్లా రచయితల సంఘంవారు ఇటీవల ఇక్కడ ఏర్పాటుచేసిన సాహిత్య సమావేశంలో రచయిత శ్రీ ఇంద్రగంటి శ్రీకాంతశర్మ వచన కవిత గురించి ప్రసంగించారు. శ్రీ రాళ్ళపల్లి విశ్వనాథం సభకు అధ్యక్షత వహించారు. సంఘం కార్యదర్శి శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి స్వాగతం పలికారు. శ్రీ వేల్లాల సుబ్బయ్య సంఘం తరపున శ్రీ శ్రీకాంత శర్మను సత్కరించారు. శ్రీమతి సాంబశివయ్య వందన సమర్పణం చేశారు.

ధర్మవరం

పశ్చిమ గోదావరి జిల్లా కొయ్యలగూడానికి 22 మైళ్ళదూరాన ధర్మవరంలో పంచాయతీ సర్పంచ్ శ్రీ యలమాటి వెంకటరాజు అధ్యక్షతన ఇటీవలసమావేశమై ఉపాధ్యాయుల సంక్షేమానికి రెండువందలరూపాయలను ప్రజలు విరాళాలుగా ఇచ్చారు. సభలో శ్రీ ఆర్. దుర్గాప్రసాదరావు, శ్రీ డి. సువర్ణరాజు మాట్లాడారు. శ్రీ వి. కృష్ణమూర్తి వందన సమర్పణంచేశారు.

మహబూబ్‌నగర్

ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్‌కు శ్రీ ఎస్. చంద్రయ్య అధ్యక్షుడు, శ్రీ ఎం. సి. శేఖరరెడ్డి కార్యదర్శి, శ్రీ పి. నాయుడ్గౌడ్ కోశాధికారిగా ఎన్నికయారు.

కొయ్యలగూడెం

పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురం సమితి ఉపాధ్యాయ యూనియన్ ఎన్నికలు గోపాలపురంలో ఇటీవల సమితి ప్రెసిడెంటు శ్రీ అల్లూరి సర్వారాయుడు అధ్యక్షతన జరిగాయి. ఈ కిందివారిని ఏకగ్రీవంగా నూతన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు: ప్రెసిడెంటు : శ్రీ డి. బంగార్రాజు, ప్రధాన కార్యదర్శి: శ్రీ వి. శామ్యూల్, కార్యదర్శులు : శ్రీ తానింకి వెంకటరత్నం. శ్రీ ఎం. రంగాచార్యులు. వైస్ ప్రెసిడెంట్లు : శ్రీ ఎం. పద్మరాజు. శ్రీ జి. గణపతిరావు. కోశాధికారి : శ్రీ ఎస్. వెంకటరావు.

మాదారం

ప్రకాశంజిల్లా దర్శితాలుకా మాదారం కౌపురస్తుడు పాలపోగు నాగయ్య ఒంగోలులో కూరగాయల మార్కెట్టువద్ద అపహరించిన ఆడు సైకిళ్ళను పట్టుకొని, ఒంగోలు జె. ఎస్. ఎం. కోర్టులో కేసు పెట్టగా మేజిస్ట్రేట్ శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం దొంగకు ఆరు నెలల కారాగార శిక్షను విధించారు. ఒంగోలు ఒకటవ, రెండవ టౌను పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్లు శ్రీ సి.హెచ్. చక్రపాణి. శ్రీ ఎస్. గోపాలరావు దర్యాప్తు చేశారు.

ఒంగోలు

ఇటీవల స్థానిక షెడ్యూల్డ్ తరగతుల బాలికా హాస్టల్‌లో పంటపాత్రల దొంగతనం జరగగా, ఒంగోలు రెండవ టౌన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. గోపాల

వర్ధమాన దేశాలపట్ల ధనిక రాజ్యాల చిన్నచూపు

న్యూయార్క్, సెప్టెంబరు 14— ద్రవ్య సంస్కరణలు, సహాయం సమస్యలపై వర్ధమాన దేశాలు కోరిన కోర్కెల నన్నింటిని పారిశ్రామికాభివృద్ధి సాధించిన దేశాలు తిరస్కరించినాయి.

ఈ సమస్యలపై ఐక్యరాజ్యసమితిలో అనధికార స్థాయి చర్చలు వారం రోజులపాటు జరిగినాయి.

ప్రపంచంలో ముడినరపుల సప్లయిని క్రమబద్ధం చేయాలని, సమన్యాయపూరితమైన పద్ధతిలోనే సరకులను మార్కెట్‌లో ప్రవేశపెట్టాలన్న అంశంపై మొన్నటివరకు వర్ధమాన దేశాలు, పారిశ్రామిక ప్రగతి సాధించిన దేశాల మధ్య సంప్రతింపులు జరుగుతున్నాయి.

వర్ధమాన దేశాలు వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో ప్రాథమిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకొనడం, పారిశ్రామికాభివృద్ధిని వేగంగా సాధించడానికి సంబంధించిన అంశాలపైన మాత్రమే ఉభయ దేశాలు అంగీకారయోగ్యమైన ముసాయిదా ప్రకటనలను తయారు చేసుకొన్నాయి.

వైజ్ఞానిక, సాంకేతిక రంగాల విషయాలలో ధనిక, నిర్ధనిక దేశాల మధ్య సాంకేతిక జ్ఞాన రహస్యాలను పరస్పరం తెలియజేసుకొనడానికి సంబంధించిన నియమావళిపై సూత్రప్రాయమైన ఒప్పందం కుదిరింది.

హార్వార్ ఎన్. జి. ఓ. ల 1975–76 కార్యవర్గం

హైదరాబాద్, సెప్టెంబరు 14— 1975–76 సంవత్సరానికి తెలంగాణా ఎన్. జి.ఓ.ల సంఘం పోషంపాడు కాల్వల విభాగం హార్వార్ సిబ్బందికి అధ్యక్షుడుగా శ్రీ డి. బిక్షపతి, కార్యదర్శిగా శ్రీ సి. రమణారావు ఎన్నికైనారు.

కాకిరాయి ఎగుమతి దేశాల సమాఖ్య

ఏడవ సభ్యదేశంగా పెరూ చేరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14—కాకిరాయి ఎగుమతి చేసే దేశాల సంఘం ఏర్పాటుకు ఉద్దేశించిన ఒప్పందంపై పెరూ మొన్న సంతకం చేసింది.

ఏడు దేశాలు సంతకం చేసిన ఈ ఒప్పందం 30 రోజుల తర్వాత నుంచి అమలులోనికి వస్తుందన్న ఏర్పాటు దృష్ట్యా పెరూ ఈ కూటమిలో చేరడానికి విశేష ప్రాధాన్యం వుంది. ఏడవ దేశంగా పెరూ సంతకం చేయడం ఈ ప్రాధాన్యమని అధికారవర్గాలవారు పేర్కొన్నారు.

లఘు పరిశ్రమలకు పరిశ్రమల శాఖ డైరెక్టరు హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబరు 14— ప్రభుత్వ శాఖలకు, ప్రభుత్వ నిర్వహణలోని సంస్థలకు అవసరమయిన వస్తువులలో లఘుపరిశ్రమల ఉత్పత్తి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లలో ఏవి వాటిని కూడా సప్లయి చేస్తామంటూ ధరల పట్టికలను (కొటేషన్లు) ఆ పరిశ్రమలు పంపిస్తున్న సందర్భాలు చాలావున్నాయని పరిశ్రమల శాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఇలా కొటేషన్లు పంపించడం సరయిన పద్ధతి కాదని, వాటిని కొనుగోలు శాఖ తిరస్కరించే అవకాశం వుంటుందని కూడా ఆ ప్రకటనలో వున్నది.

ప్రధాని ఇందిరాగాంధి నాయకత్వాన్ని సమర్థిస్తూ, ఇండియాలో పరిస్థితులను వక్రంగా చిత్రిస్తున్న బ్రిటిష్ పత్రికలను, బి. బి. సి. ని నిరసిస్తూ లండన్‌లోని భారతీయులు మొన్న జరిపిన ఊరేగింపులో ఒక భాగం

'ఆక్రమిత భూభాగాలనుంచి ఇజ్రాయెల్ వైదొలగాలి'

అంతర్జాతీయ పార్లమెంటరీ సదస్సు తీర్మానం

లండన్, సెప్టెంబరు 14— ఆక్రమిత అరబ్ భూభాగాలనుంచి వైదొలగాలని కోరుతూ, ఇజ్రాయెల్‌ను ఖండిస్తూ, అంతర్జాతీయ పార్లమెంటరీ సంఘం మెజారిటీ ఓట్లతో తీర్మానించింది.

సంఘం 62వ వార్షికసదస్సు ముగింపు రోజున జరిగిన ఈ తీర్మానానికి అనుకూలంగా 489 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 215 ఓట్లు వచ్చాయి. సదస్సు పదిరోజుల పాటు జరిగింది.

ఇజ్రాయెల్ ప్రతినిధుల వాకౌట్

వచ్చే సంవత్సరం సదస్సుకు పాలస్తీనా విమోచన సంస్థ రాజకీయ విభాగాన్ని ఆహ్వానించాలని తీసుకున్న నిర్ణయానికి నిరసనగా అంతర్జాతీయ పార్లమెంటరీ సంఘం సదస్సు నుంచి ఇజ్రాయెల్ ప్రతినిధులు వాకౌట్ చేశారు.

అమెరికాకు యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాల విజ్ఞప్తి

వెనిస్, సెప్టెంబరు 14— ఎల్చిన దేశాల రక్షణ వ్యవస్థ మరింత బలహీనం కావుండా నివారించే నిమిత్తం టర్కీకి ఆయుధ సరఫరాపై నిషేధాన్ని ఎత్తివేయవలసిందిగా అమెరికాను కోరాలని యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలు నిర్ణయించాయని మార్కెట్ అధికారులు చెప్పారు.

తొమ్మిది ఉమ్మడి మార్కెట్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం సైప్రస్‌లో ఆక్రమిత ప్రాంతాలనుంచి ఉపసంహరించుకోవలసిందిగా టర్కీకి నచ్చచెప్పడానికి ప్రయత్నించాలని నిశ్చయించినట్టుకూడా ఆ అధికారులు తెలిపారు.

టర్కీలో మరల భూకంపం

50 ఇళ్ళు ధ్వంసం

అంకారా, సెప్టెంబరు 14— తూర్పు టర్కీలో లైన్ పట్టణానికి సమీపంలో మొన్న మరల భూకంపం సంభవించి 50 ఇళ్ళు ధ్వంసమయ్యాయి. గత శనివారం జరిగిన భూకంపంలో వేలాది మంది చనిపోయిన విషయం పాఠకులకు విదితమే.

అయితే మొన్నటి భూకంపంవల్ల ప్రాణనష్టం జరిగినట్టు వార్తలు రాలేదని టర్కీ రేడియో నిన్న తెలిపింది.

కర్ణాటక క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ప్రసన్న

బెంగుళూరు, సెప్టెంబర్ 14—1975–76కు కర్ణాటక క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఇ.ఎ.ఎస్. ప్రసన్నను ఎన్నిక చేశారు.

ఈ విషయాన్ని సెలక్టు కమిటి చైర్మన్ డాక్టరు కె. తిమ్మప్పయ్య విలేకరులకు వైస్ కెప్టెన్‌గా జి.ఆర్. విశ్వనాథ్‌ను ఎన్నిక చేసినట్టు తెలియజేశారు.

పురుగులను కబళించే మొక్క

మిల్లాంగ్, సెప్టెంబర్ 14—పంటలను నాశనంచేసే పురుగులను కబళించివేయగల ధర్మం వున్న 'పిచర్' మొక్కలను అధికారులు కడు ఉగ్రతగా పెంచుతున్నారు.

మేఘాలయ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే ఈ మొక్కలు పెరుగుతాయి. మరెక్కడ ఇవి పెరగవు. పురుగులను కబళించే ఈ మొక్క వృక్ష ప్రపంచంలోనే వింతైనది.

ఈ పిచర్ మొక్కపేరు నెపెన్‌థెస్ ఖాసియానా. ప్రముఖ ఇంగ్లీషు వృక్ష శాస్త్రజ్ఞుడు జె.డి. హూకర్ ఆ పేరు పెట్టారు.

ఈ మొక్క తీగలాగ ప్రాకుతుంది. ఆకులు పల్చగా, నిడుపుపాటుగా వుంటాయి. ఆకు చివర స్ప్రింగ్‌పలే తీగలు వుంటాయి. ఆ తీగ చివర పిచర్స్ వుంటాయి. పిచర్ అడుగుభాగం లోపల తట్టున ఒక రకమైన ద్రవం పూరుతుంది. పైభాగం జారుడుగా ఉంటుంది.

జారుడుగా వుండడంతో కీటకం జారిపోయి పిచర్ అడుగుభాగంలో వుండే "ద్రవం" లాంటి భావిలో పడిపోతుంది.

వృక్షశాస్త్రంలో విపరీతమైన గుణం వున్న ఈ మొక్కలను విచక్షణారహితంగా పీకివేస్తూ వుంటారు. శాస్త్రీయ్యా ఆకర్షణీయమైన ఈ మొక్కలను భద్రపరచుతారు.

దేశంలో 12 థర్మల్ కేంద్రాలచే విద్యుత్ ఉత్పాదన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14— 1974–75 లో దేశంలోని 12 థర్మల్ విద్యుత్కేంద్రాలు మొత్తం అరువేల కిలోవాట్లకు కిలోవాట్ అవర్స్‌కు పైగా విద్యుత్తు ఉత్పత్తి చేసినాయి. అయితే, ఈ సంవత్సరం మరింత ఎక్కువ లక్ష్యం పెట్టినట్టు ఒక పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

1974–75లో మరి 12 కేంద్రాలు ఐదునుంచి అరువేల కిలోవాట్లకు కిలోవాట్ అవర్స్ విద్యుత్ ఉత్పత్తి చేసినాయి.

హంగరీ ప్రధానితో జగ్‌జీవనరామ్ చర్చలు

ఉభయదేశాలమధ్య సహకారావకాశాలపై

బుడాపెస్ట్, సెప్టెంబరు 14—ఉభయ దేశాలమధ్య పరస్పర సహకారావకాశాల గురించి ఇండియా వ్యవసాయశాఖమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇటీవల హంగరీ ప్రధాని జార్జి లాజర్‌తో చర్చలు జరిపారు.

వ్యవసాయం, తదితర కార్యక్రమాలలో ఇండియా, హంగరీ దేశాల మధ్య సహకారానికి సంబంధించిన ఒప్పందంపై చర్చల నిమిత్తం శ్రీ జగ్‌జీవన్‌రామ్ గత మంగళవారం ఇక్కడకు వచ్చారు.

ఈశాన్య రాష్ట్రాలలో తిరుగుబాటు చర్యలు

ఈ సంవత్సరాంతానికి ఆగిపోతాయని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14— నాగాలాండ్, మణిపూర్‌లలోని ఉగ్రవాదుల తిరుగుబాటు చర్యలు అధికారులు తీసుకున్న వివిధ చర్యల ఫలితంగా అచ్చితంగా ఈ సంవత్సరాంతానికి ఆగిపోతాయని నాగాలాండ్ గవర్నరు శ్రీ ఎల్.పి. సింగ్ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి హామీ యిచ్చినట్టు తెలిసింది.

ఈ రెండు రాష్ట్రాలలో ఉగ్రవాద చర్యలు ఆగిపోగానే, మిజోరాంలో కూడా అట్టి కార్యకలాపాలు ఆగిపోగలవని శ్రీ సింగ్ అభిప్రాయపడ్డారు.

శ్రీ సింగ్ మణిపూర్, మిజోరాంలకు కూడా గవర్నరు. దేశంలోని ఈశాన్య ప్రాంతంలోని రాష్ట్రాలన్నిటి పరిస్థితులను కేంద్ర హోమ్‌శాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డికి కూడా శ్రీ సింగ్ వివరించారు.



ఇజ్రాయెల్ ఉపసంహరణ సమస్య : కిసింజర్‌కు సిరియా ప్రెసిడెంట్ విజ్ఞప్తి

జెరూసలెం, సెప్టెంబర్ 14— శాంతిక ఒప్పందంలో భాగంగా, గోలాన్ హైట్స్ రంగంలో 8–15 కిలోమీటర్ల మధ్య ఇజ్రాయెల్ సేనలు ఉపసంహరించుకోనేలా చేసేందుకు ఇజ్రాయెల్‌కు నచ్చచెప్పడానికి ప్రయత్నించవలసిందిగా సిరియా అధ్యక్షుడు హఫీజ్ అస్సాద్, అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్‌ను కోరినట్టు "మారివ్" పత్రిక మొన్న పేర్కొంది.

హెర్మాన్ పర్వతాలపై ఇజ్రాయెల్ స్థావరాల మార్పులు తీసుకురావడానికి ఇజ్రాయెల్ సిరియాలో ఆక్రమించుకున్న భూభాగాలలో కనీసం ఒక దానినుంచైనా ఖాళీచేయించడానికి ప్రయత్నించమని కూడా అస్సాద్ కోరినట్టు ఆ పత్రిక తెలిపింది.

టిబెట్‌లో ప్రతిఘటన కొనసాగుతున్న సూచనలు

దలైలామా ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— టిబెట్‌లో ప్రజల ప్రతిఘటన కొనసాగుతున్నట్టుగా ఇటీవల టిబెట్ నూతన వ్యవస్థ 10 వ వార్షికోత్సవ సభలో చైనీస్ నాయకుల ప్రసంగాలే ధ్రువపరుస్తున్నాయని దలైలామా ప్రతినిధి ప్రకటించారు.

"టిబెట్‌లో పాత వ్యవస్థను పునరుద్ధరించడానికి యత్నిస్తున్న పెద్ద శత్రువులు దలైలామాలను అనుసరించి పెదమార్గం పట్టవలదని, వారికి వ్యతిరేకంగా పోరాడవలసిందని" టిబెటన్ ప్రజలకు చైనా ఉప ప్రధాని హువా కువో ఫెంగ్ ఉద్బోధించినట్టు లాసా రేడియో ప్రసారంచేసిందని అయన ఉదహరించారు.

అర్జెంటైనా అధ్యక్షురాలు తాత్కాలికంగా పదవీ విరమణ

బ్యూనోస్‌ఐరస్, సెప్టెంబరు 14— అర్జెంటైనా అధ్యక్షురాలు శ్రీమతి ఇజాబెల్ పెరాన్ రాజకీయ ఒత్తిడివల్ల కలిగిన బడలిక కారణంగా నెలరోజులపాటు పదవీ విరమణ చేసి విశ్రాంతి గైకొనడానికి పోతున్నారు. బహుశా ఆమె తిరిగి పదవి చేపట్టక పోవడం కూడా సంభవం.

సెనేట్ అధ్యక్షుడు ఇటాలోలూదర్‌కు ఆమె అధికారాన్ని అప్పగించారు.

క్రీడాభిరామం

ఇంటర్ యూనివర్శిటీ బాడ్మింటన్ పోటీలలో కేరళ విజయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— ఇంటర్ యూనివర్శిటీ బాడ్మింటన్ పోటీలలో పురుషుల, స్త్రీల డాంపియన్‌షిప్‌ల రెంటినీ కేరళ యూనివర్శిటీ గెలుచుకున్నది.

పురుషుల పోటీలో కేరళజట్టు పంజాబ్ యూనివర్శిటీ జట్టును 3–1 తేడాతో ఓడించింది. మహిళల పోటీలో కేరళ జట్టు పూనా జట్టును 3–0 తేడాతో ఓడించింది.

శ్రీకాకుళం జిల్లా క్రీడోత్సవాలు

ఇచ్ఛాపురం, సెప్టెంబరు 14—ఇటీవల శ్రీకాకుళం జిల్లా బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యాన స్థానిక యూత్ జిమ్నాస్టిక్స్, ఎలిటిక్ క్లబ్బువారు ఆరవ వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్, "శ్రీకాకుళం శ్రీ" వార్షిక క్రీడోత్సవాలను నిర్వహించారు.

ఉత్సవాలను శ్రీ విక్రమాదిత్య జగపతి నారాయణ దేవ్ ప్రారంభించారు.

సర్వశ్రీ ఆర్. సూర్యనారాయణ, వై. సూర్యారావు, శివప్రసాద్ పట్నాయక్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

బాడీబిల్డింగ్ పోటీలలో వివిధ గ్రూపులకు చెందిన విజేతలు: షార్ట్‌గ్రూప్: మీర్‌లోయక్ అలి– ప్రథమస్థానం ఇచ్ఛాపురం, టాల్‌గ్రూప్: టి. సీతారాం– శ్రీకాకుళం, మిడిల్ గ్రూపు: ఆర్. వెంకటభట్ట్–ఇచ్ఛాపురం.

వెయిట్ లిఫ్టింగ్ ఫలితాలు; పేపర్ వెయిట్: విశ్వనాథం మొదటి స్థానం– ఆపదాలవలస.

ఫ్రై వెయిట్: ఎన్. సత్యం–ఆమదాలవలస.

బాంటమ్ వెయిట్: డి. అప్పన్న– శ్రీకాకుళం.

ఫెదర్ వెయిట్: కె. సూర్యనారాయణ–ఆమదాలవలస.

లైట్ వెయిట్: ఎస్. సూరప్పడు– కొత్తకోట. మిడిల్ వెయిట్: ఎస్. చంద్రశేఖరరావు - ఆపదాలవలస.

లైట్ హెవీ వెయిట్: టి. నారాయణరావు - ఆమదాలవలస.

ఉత్తమ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్: ఎస. చంద్రశేఖరరావు - ఆపదాలవలస.

టీమ్ ఛాంపియన్‌షిప్: మారుతీ యువజన వ్యాయామ మండలి -ఆమదాలవలస.

శ్రీకాకుళం శ్రీ: మీర్ లాయక్ అలీ - ఇచ్ఛాపురం.

నచ్చే నెల రాష్ట్రీ గంగపుత్ర సంఘం మహాసభ

హైదరాబాద్, సెప్టెంబర్ 14—రాష్ట్రీ గంగపుత్ర సంఘం చతుర్థ మహాసభలు అక్టోబరు మొదటివారంలో ఇక్కడ జరపడానికి రాష్ట్రీ కార్యవర్గం తీర్మానించింది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగు ఇంజనీరుగారి కార్యాలయము
రహదార్లు మరియు భవనముల శాఖ, కడప సర్కిల్, కడప.

చిట్ టెండరు నోటీసు

1. సీలువేసిన టెండర్లు లంప్‌సమ్ కాంట్రాక్టు ఎద్దతిన రిజిస్టర్డు కాబడిన సివిల్ కాంట్రాక్టర్లవద్దనుండి ఈ దిగువ కనపరచబడిన పనులకుగాను క్రింద కనపరచబడిన రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి రహదార్లు మరియు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడపవారిచే కడపలోయున్నవారి ఆఫీసులో 10–10–75 తేదీ సాయంత్రము 3.00 గంటలవరకు తీసుకొనబడును.

2. టెండర్లు ఆదేరోజు సాయంత్రం 3 గంటల 30 నిమిషములకు రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరుగారి వారిచే నియమితులయిన వారిచేకాని తెరువబడును.

3. ధరావత్తు లేకగాని ఆలస్యముగాగాని వచ్చిన టెండరు త్రోసివేయబడును. ధరావత్తు ఏకము సబ్ ట్రెజరీ ద్వారా స్టేట్ బ్యాంకిలో "K. Deposits and Advances (a) Deposits not Bearing Interest Major Head 843-Civil Deposits (a) Revenue Deposits (c) Security Deposits" ఖాతా క్రింద అందుకు సంబంధించిన రహదార్లు-భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు వచ్చునట్లు కట్టిన చలానాను టెండరుకు జతపరచవలయును. ధరావత్తు నోట్లు చెక్కురూపంలోగాని డిపాజిట్ల రూపంలోగాని తక్కువ మొత్తము డిపాజిట్లుగాని టెండర్లలో జతపరచబడిన త్రోసివేయబడును.

4. టెండర్లు వారి రేట్లు అంకెలలోను అక్షరములలోను వ్రాయవలెను. ప్రతి ఐటము మొత్తము కనపరచవలెను.

5. అదాయపు పన్ను సర్టిఫికెట్లు టెండరుకు జతపరచవలెను. టెండరు ఫారములకొరకు ధరఖాస్తులు 30–9–75 తేదివరకు తీసుకొనబడును. అట్టి ధరఖాస్తులకు టెండరు ఫారములు రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడపవారి ఆఫీసులో 3–10–75 వ తేదినుండి 6–10–75 వ తేదివరకు పనిచేయు కాలములో ధరఖాస్తుదారులు స్వయముగా వచ్చి పొందవచ్చును. పై కనపరచిన ఫారము ఖరీదు మొత్తం "882-Cash Remittances P.W. III-O.R. Remittances" హెడ్డుకు రోడ్లు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఖాతాకు జమకట్టిన చలానా టెండరు ఫారముల ధరఖాస్తుతప్పక జతపరచవలెను. లేనియెడల టెండరు ఫారములు ఇవ్వబడవు. ఈ మొత్తము ఏ సందర్భములోనైనను వాపసు ఇవ్వబడదు. మరియు తరవాత ఏయిపులకు సరిచేయబడదు. ఏ కారణముచేతగాని ఒక టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని త్రోసివేయుటకు రహదార్లు, భవనముల సూపరింటెండింగు ఇంజనీరు హక్కు కలిగియుండును. టెండరు ఫారములు ఎట్టి పరిస్థితులలోను పోస్టుద్వారా పంపబడవు.

క్ర. సం.	పని పేరు	ధరావత్తు సొమ్ము: చలానాగానిక్రాస్ డిమాండ్ డ్రాఫ్టు రూపంలో	ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ రూపంలో	టెండర్ ఫారము ఖరీదు	టెండరు ఫారముల ఖరీదు ఫ్లస్ వ్యాపారపు పన్ను	కాంట్రాక్టు కాలము	అర్హతగల రిజిస్టర్డు కాంట్రాక్టరు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
		రు.	రు.		రు.		మూడవ తరగతి అపైన
1.	పలమనేరు–క్రిష్ణగిరి రోడ్డు కి.మీ. 70/0 నుంచి కి.మీ. 80/0 వరకు తారుపని చేయుట	2,800/-	1,870/-	చిత్తూరు	52.13	12 నెలలు	
2.	చిత్తూరులో రెంటల్ హౌసింగ్ పథకముక్రింద భవనములు నిర్మించుట.	4,500/-	3,000/-	చిత్తూరు	104.25	18 నెలలు	–డిటో–
3.	కడపలో రెంటల్ హౌసింగ్ పథకముక్రింద భవనములు నిర్మించుట.	4,500/-	3,000/-	కడప	104.25	18 నెలలు	–డిటో–
4.	కడప–బాలపల్లి రోడ్డు కి.మీ. 88.0 నుండి కి.మీ. 110/6+13 (రీచి కి.మీ. 99/0 నుండి 105/0 లో అభివృద్ధి పనులు చేయుట. కి.మీ. 99/0 నుంచి కి.మీ. 101/0 వరకు మిగులు పనిచేయుట.	1,080/-	720/-	కడప	52.13	6 నెలలు	–డిటో–
5.	చిత్తూరు – కర్నూలు రోడ్డు కి.మీ. 183/8 నుంచి 187/0 వరకు తారుపని చేయుట.	2,000/-	1,300/-	కడప	52.13	9 నెలలు	–డిటో–
6.	నెల్లూరు - బళ్ళారి – బొందాయి రోడ్డు కి.మీ. 127/4 నుంచి కి.మీ. 133/0 వరకు తారుపని చేయుట.	1,800/-	1,200/-	కడప	52.13	9 నెలలు	–డిటో–
7.	రాజంపేట – కదిరి రోడ్డు కి.మీ. 89/0 నుంచి కి.మీ. 93/8 వరకు తారుపని చేయుట	1,800/-	1,200/-	కడప	52.13	9 నెలలు	–డిటో–
8.	రాజంపేట – చిట్వేలు రోడ్డు కి.మీ. 8/0 నుండి కి.మీ. 17/0 వరకు తారుపని చేయుట.	2,900/-	1,930/-	కడప	52.13	12 నెలలు	–డిటో–

(సం) హెచ్. రాఘవేంద్రరావు.
సూపరింటెండింగు ఇంజనీరు.
రహదార్లు మరియు భవనముల శాఖ, కడప సర్కిల్–కడప.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ఆఫీసు ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎన్. ఎస్. కెనాల్సు డివిజన్, జగ్గయ్యపేట.

చిట్ టెండరు నోటీసు నెం: 5/75-76

పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డు III & IV వ క్లాసు కంట్రాక్టర్లు మరియు పేరుపొందిన సంస్థలనుండి దిగువ తెలియపర్చబడిన పనులకు క్రింద సంతకందారునిచే సీలువేయబడిన టెండర్లు ఎల్. ఎస్. కంట్రాక్టు ఎద్దతిపై చేయుటకు ది. 6–10–1975 సాయంత్రం గం॥ 4-00ల వరకు తీసుకోబడి అదేరోజు సాయంత్రం గం॥ 4-15 లకు అప్పటికే హాజరుకాబడిన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును.

క్ర. సం.	పనియొక్క పేరు	కంట్రాక్టు జమ	టెండరు జమ	కాంట్రాక్టు కాలపరిమితి	టెండరు ఫారము ఖరీదు	ఇ.ఎం.డి. 1½% డిపాజిట్
1.	బ్లాకు నెం. 16 లో ఇందుగపల్లి మేజరు నెం. 1 కి. మీ. 1.81 (పై 1.0.685) నుంచి కి. మీ. 4.82 (పై 2.7.620) వరకు ఎక్స్‌కావేషన్ డ్రాపులు–5 Nos: పైపు కల్వర్టు 2 Nos తో సహా.	9 నెలలు	L.S.	రు. 17–20	రు. 660/–
2.	బ్లాకు నెం. 16 లో ఇందుగపల్లి మేజరు నెం. 2 కి. మీ. 0.00 నుంచి కి.మీ. 2.313 (పై 0.0.000 నుంచి పై 1.3.330 వరకు) ఎక్స్‌కావేషన్–డ్రాపులు 7 Nos. మరియు పైపు కల్వర్టు 1 No. తో సహా	9 నెలలు	L.S.	18–25	410/–
3.	శనగపాడు మేజరు I పై రీచ్ పై 2.5.440 మరియు 3.3.440ల మధ్య 7 Nos. డ్రాపులు నిర్మించుట	4 నెలలు	L.S.	20–35	720/–
4.	సుబ్బాయగూడెం మైనర్ I పై 0.7.330 నుంచి 1-7-440 వరకు ఎర్త్‌వర్కు– ఎక్స్‌కావేషన్ రీచ్ 1.1.000 మరియు 1.7.440 ల మధ్య 8 Nos. డ్రాపులతో సహా	9 నెలలు	L.S.	20–35	580/–	
5.	శనగపాడు మేజరు I యొక్క రీచ్ పై 4-1-090 మరియు 5-4-205 ల మధ్య 9 Nos. అఫ్ టేక్ స్లూయిస్‌ల నిర్మించుట	9 నెలలు	K–2	15–64	300/–	
6.	శనగపాడు మేజరు I యొక్క రీచ్ పై 6.0.315 నుంచి పై 7.1.330ల మధ్య 7 Nos. అఫ్ టేక్ స్లూయిస్‌లు నిర్మించుట	9 నెలలు	K–2	15–64	240/–	
7.	శనగపాడు మేజర్ I యొక్క రీచ్ పై 8.2.000 మరియు పై 10.3.130ల మధ్య 8 Nos. అఫ్ టేక్ స్లూయిస్‌లు నిర్మించుట	9 నెలలు	K–2	15–64	180/–	

ఎగ్జిమెంటు పూర్తిచేయు సమయమునందు పైన తెల్పిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌కు అదనంగా గెలుపొందిన టెండరుదారు ఎఫ్. యస్. డి. గా ఇ. ఎమ్. డి. యొక్క 2/3 వంతుతో సమానముగా బ్యాంక్ గ్యారంటీ చూపాలి.

టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు ది. 30–9–1975 వరకు తీసుకొనబడును. ఆ తేదీ తరువాత చేరిన దరఖాస్తులు సాధారణంగా పరిశీలింపబడవు.

టెండరు షెడ్యూళ్ళు ది. 1–10–1975 నుండి 3–10–1975 వరకు ఇవ్వబడును. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు (వాపసు యివ్వబడనది) దరఖాస్తుతోపాటు పే ఆండ్ ఎక్కౌంట్సు ఆఫీసరు ఎన్. ఎస్. ప్రాజెక్టు, జగ్గయ్యపేట వారి పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, జగ్గయ్యపేటలో చెల్లింపబడునట్లు బ్యాంకు డ్రాఫ్టు తీసుకొని జతపరచాలి. ప్రత్యేకముగా కోరనిదే టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. పోస్టుద్వారా పంపగోరువారు ప్రతి సెట్టుకు రు. 5/–లు అదనంగా చెల్లించాలి. రవాణాలో అలస్యమునకుగాని లేక చేరనిచో దిగువ సంతకముదారు ఎట్టి బాధ్యత వహించరు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎన్.ఎస్.సి. డివిజన్ జగ్గయ్యపేట వారు ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను ఎట్టికారణము చూపకనే తిరస్కరించు అధికారము కలిగివున్నారు.

(సం) సి. వి. సుబ్బారాయుడు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
ఎన్.ఎస్.సి. డివిజన్, జగ్గయ్యపేట.

DB/HD1/373M/12–9–75.

Printed and Published by K.L.N Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao